అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

AK NEWS 24X7

సంపుటి : 19 సంచిక : 171 | 16-09-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

## సీఎం రేవంత్‌తో ఎలాంటి గ్యాప్ లేదు..

# మంచి వేవ్‌లెంగ్త్ ఉంది: మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్:

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి గ్యాప్ లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో తనకు మంచి వేవ్‌లెంగ్త్ కుదిరిందని తెలిపారు. పార్టీ వ్యవహారాల్లో తామంతా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.మాజీ మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీలో ఎవరైనా నిర్దేశించిన గీత దాటితే చర్యలు తీసుకునే ప్రక్రియ కొండా సురేఖ వ్యవహారంతోనే ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లుగా సమర్థవంతంగా పనిచేశానని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.**

కాంగ్రెస్ పార్టీలో జిల్లా కాంగ్రెస్ కమిటీలు (డీసీసీలు) కీలకంగా, పవర్‌ఫుల్‌గా ఉంటాయని స్పష్టం చేశారు. డీసీసీల విషయంలో ఇదే తుది నిర్ణయమని పేర్కొన్నారు.ప్రస్తుతం డీసీసీలను పట్టించుకోని వారు భవిష్యత్తులో వారి వద్దకే వెళ్లాల్సి వస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంలో డీసీసీల పాత్ర కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. 22ఏ అంశంపై స్పందిస్తూ.. అది కాంగ్రెస్‌కు సంబంధించిన విషయం కాదని, బీఆర్ఎస్‌కు సంబంధించినదని అన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి రేపు అసెంబ్లీలో స్పందిస్తారని తెలిపారు.

మహిళా సంక్షేమమే సీఎం రేవంత్ లక్ష్యం: మంత్రి సీతక్క

దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ లక్ష్యం స్పష్టంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.



డొనాల్డ్ ట్రంప్ మా గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ

## కొడుతున్నారు: డీకే శివకుమార్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు 'బ్లాక్‌బస్టర్' అయ్యాయని శివకుమార్ వ్యాఖ్యానించారు .బెంగళూరులో ఇవాళ (మంగళవారం) డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు.

2




పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు..

## పోలీసులకు సమాచారం ఇవ్వనున్న మెటా..

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పిల్లల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో మెటా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, భద్రతకు సంబంధించిన కేసులను సంబంధిత దర్యాప్తు సంస్థలకు నివేదించేందుకు మెటా అంగీకరించింది. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రత అనేది భారత్‌లో పనిచేస్తున్న ప్రతి సోషల్ మీడియా సంస్థకు తప్పనిసరి అని, రాజీపడలేని అంశమని అని కేంద్రం స్పష్టం చేసింది. తాజాగా మెటా తీసుకున్న నిర్ణయం పిల్లలకు సోషల్ మీడియాను మరింత సురక్షితంగా మార్చే దిశలో తొలి అడుగు మాత్రమేనని ప్రభుత్వం పేర్కొంది. ఇంకా చాలా చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపింది. ఇకపై మెటా తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన కంటెంట్ లేదా కార్యకలాపాలను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించనుంది.

2



2

నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని: నిందితుడికి

## గురుగ్రామ్ బైకర్ సియా కౌంటర్

హర్యానాలోని గురుగ్రామ్‌లో మహిళా బైకర్‌ను కారు ఢీకొట్టిన ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన బైకర్ సియా.. నిందితుడు కల్యాణ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'మీకు నా మీద జాలి ఉంటే.. ఎందుకు ఆపలేదు? నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని' అని పేర్కొన్నారు..

మాట తప్పడం, మడమ

## తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్: కవిత



2

ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు.




2

శాంత శ్రీరామ్

## కన్‌స్ట్రక్షన్ కేసు.. సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో ఈరోజు (మంగళవారం) విచారణ జరిగింది.

అసైన్డ్ భూములపై రేవంత్

## ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి



2

తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు (దీజీూ వీూ =ఖస్త్రష్ట్రబఖఅఖఅ =ఖశీ) వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో 22ఏపై చర్చ జరుగుతుందని ప్రజలు భావించారని.. కానీ అలా ఎందుకు జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రఘునందన్ రావు మాట్లాడారు.



2

వెయ్యి రోజుల పాలనపై

## సమాధానం చెప్పలేక మాపై దాడులు చేస్తారా?, రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖ=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు.

# అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం



### 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అత్యంత కీలక పాత్ర

### అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది

### మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం

### మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతాం

### డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

### 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు

### ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీ

### ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ.. మూసీపై కీలక చర్చలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(మంగళవారం) తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తప్పకుండా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్ మా గ్యారెంటీ స్కీమ్స్‌ను కాపీ కొడుతున్నారు: డీకే శివకుమార్..

బెంగళూరు:

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ పొందాయని సీఎం పేర్కొన్నారు. ఇప్పుడు ట్రంప్ కూడా కాంగ్రెస్ హామీలనే కాపీ కొడుతున్నారని అన్నారు. తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు 'బ్లాక్‌బస్టర్' అయ్యాయని శివకుమార్ వ్యాఖ్యానించారు.బెంగళూరులో ఇవాళ (మంగళవారం) డీకే శివకుమార్ మాట్లాడుతూ.. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. ఇదే సమయంలో అమెరికా రాజకీయాల్లో ట్రంప్ తాజాగా చేసిన ఓ హామీని ఆయన ప్రస్తావించారు. నవంబర్‌లో జరిగే మిడ్‌టర్మ్ ఎన్నికల్లో రిపబ్లికన్లు ప్రతినిధుల సభ, సెనెట్‌పై ఆధిపత్యాన్ని కొనసాగిస్తే.. ప్రతి వయోజన అమెరికన్‌కు 5,000 డాలర్ల చొప్పున 'డివిడెండ్' అందిస్తామని ట్రంప్ ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ హామీలను ఆ యన కాపీ కొడుతున్నారని శివకుమార్ చెప్పుకొచ్చారు.కాగా, ఐర్లాండ్‌లో గత ఆదివారం ట్రంప్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా రిపబ్లికన్లు గెలిస్తే ప్రతి వయోజనుడికి 5,000 డాలర్లు ఇవ్వడం సాధ్యమేనని చెప్పారు. అమెరికా ప్రభుత్వం భారీ మొత్తంలో ఆదాయం సమీకరిస్తోందని, అందువల్ల ఈ డబ్బు చెల్లింపు పెద్ద సమస్య కాదని అన్నారు. గతంలో డల్లాస్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ సమావేశంలో ట్రంప్ తొలిసారి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాలోకి భారీగా ఆదాయం వస్తోందని, దీంతో ప్రజలకు 5,000 డాలర్లు చెల్లించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ డీకే శివకుమార్ పైవిధంగా స్పందించారు.

## పిల్లలపై లైంగిక వేధింపుల కేసులు.. పోలీసులకు సమాచారం ఇవ్వనున్న మెటా..

ఇంటర్నెట్ డెస్క్:

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పిల్లల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో మెటా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో పిల్లలపై లైంగిక వేధింపులు, భద్రతకు సంబంధించిన కేసులను సంబంధిత దర్యాప్తు సంస్థలకు నివేదించేందుకు మెటా అంగీకరించింది. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రత అనేది భారత్‌లో పనిచేస్తున్న ప్రతి సోషల్ మీడియా సంస్థకు తప్పనిసరి అని, రాజీపడలేని అంశమని అని కేంద్రం స్పష్టం చేసింది. తాజాగా మెటా తీసుకున్న నిర్ణయం పిల్లలకు సోషల్ మీడియాను మరింత సురక్షితంగా మార్చే దిశలో తొలి అడుగు మాత్రమేనని ప్రభుత్వం పేర్కొంది. ఇంకా చాలా చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపింది. ఇకపై మెటా తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన కంటెంట్ లేదా కార్యకలాపాలను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించనుంది. వీడియోలు లేదా ఫొటోలు అప్‌లోడ్ అవుతున్న సమయంలోనే అనుమానాస్పద కంటెంట్‌ను గుర్తించేందుకు ఇమేజ్-మ్యాచింగ్ టెక్నాలజీ, ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి విధానాలను మెటా ఉపయోగిస్తోంది. పిల్లలకు సంబంధించిన లైంగిక దాడి కంటెంట్ విషయంలో కేంద్రం ఇటీవల మరింత కఠినంగా వ్యవహరిస్తోంది సోషల్ మీడియా సంస్థలు కేవలం ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా, హానికరమైన కంటెంట్‌ను ముందుగానే గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఇటీవల మెటాపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీఃఊజ) కూడా సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.

## నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని: నిందితుడికి గురుగ్రామ్ బైకర్ సియా కౌంటర్

ఇంటర్నెట్ డెస్క్:

హర్యానాలోని గురుగ్రామ్‌లో మహిళా బైకర్‌ను కారు ఢీకొట్టిన ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తాజాగా ఈ ఘటనలో బాధితురాలైన బైకర్ సియా.. నిందితుడు కల్యాణ్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. 'మీకు నా మీద జాలి ఉంటే.. ఎందుకు ఆపలేదు? నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని' అని పేర్కొన్నారు..ఘటన గురించి కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. బైక్ నడుపుతున్నది మహిళో, పురుషుడో తనకు తెలియలేదని, సియా పట్ల బాధ కలిగిందని కల్యాణ్ పేర్కొన్నారు. బైకర్లు పదేపదే వేగం పెంచుతూ, తగ్గిస్తూ తనను రెచ్చగొట్టారని అన్నారు. ఉద్దేశపూర్వకంగా ఆ బైక్‌ను ఢీకొట్టలేదని చెప్పారు. అలాగే యాక్సిడెంట్ తర్వాత బైకర్ల గుంపు తనను, తన కుటుంబాన్ని కొట్టే ప్రమాదం ఉందనే భయంతో అక్కడి నుంచి వెళ్లిపోయానని తెలిపారు. కల్యాణ్ వ్యాఖ్యలపై తాజాగా సియా స్పందించారు. 'నేను మహిళనని తెలియదనడం అవాస్తవం. కారు నాకు దగ్గరగా వచ్చినప్పుడు నా జుట్టు వారికి కనిపించింది. నన్ను ఆపాలని సైగలు చేశారు. అలాంటప్పుడు బైక్‌పై ఉన్నది మహిళ అని తెలియదని చెప్పడం నమ్మశక్యంగా లేదు. మేం వాళ్లను రెచ్చగొట్టలేదు. మీరు నిజంగా నా గురించి ఆందోళన చెందితే.. ప్రమాదం జరిగిన వెంటనే ఎందుకు ఆపలేదు. నేను అక్కడికక్కడే చనిపోయి ఉండేదాన్ని' అని సియా పేర్కొన్నారు.

## శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసు.. సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వానికి షాక్

ఢిల్లీ,

శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై సుప్రీంకోర్టులో ఈరోజు (మంగళవారం) విచారణ జరిగింది. ఈ కన్‌స్ట్రక్షన్‌కి వ్యతిరేకంగా తెలంగాణ సర్కార్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. రాష్ట్ర హైకోర్టు తీర్పును సకాలంలో సవాలు చేయలేదని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. తగిన సమయంలో కౌంటర్ దాఖలు చేయకపోవడంతో విచారణకు తీసుకోలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం డిస్మిస్ చేసింది. గతంలో ఇదే కేసులో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.

## మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్: కవిత

హైదరాబాద్,

ప్రభుత్వ ఉద్యోగులంటే మీ బానిసలు కాదని గుర్తు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. సెప్టెంబర్18వ తేదీలోగా వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆమె అల్టిమేటం ఇచ్చారు. సీఎం స్పందించకుంటే హైదరాబాద్ దిగ్బంధానికి సిద్ధం కావాలని ఉద్యోగ సంఘాలకు ఆమె పిలుపునిచ్చారు. మీ పోరాటానికి టీఆర్ఎస్ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై టీఆర్ఎస్ ఏర్పాటు చేసిన సదస్సులో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. మాట తప్పడం, మడమ తిప్పడమే సీఎం రేవంత్ రెడ్డి ట్రేడ్ మార్క్ అని ఎద్దేవా చేశారు. తమ సమస్యలు తీర్చాలని అడిగితే ఉద్యోగులు, ఉపాధ్యాయులను బెదిరిస్తున్నరంటూ సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.తెలంగాణ ఉద్యమం సమయంలో ఉపాధ్యాయులంతా కూడా ఉద్యోగం కన్నా ఉద్యమమే ముఖ్యమని పోరాటం చేశారని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్‌లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైన ప్రజలకు మెరుగైన పారదర్శకమైన పాలన అందించాలంటే ఉద్యోగుల సహకారం అవసరమని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి సర్కార్ మాత్రం ప్రభుత్వ ఉద్యోగులను చిన్నచూపు చూస్తూ వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేరుతో గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఒక్క పథకం కూడా సరిగా అమలు కావటం లేదని తెలిపారు.ఉద్యోగులను నిర్లక్ష్యం చేస్తుండటం కారణంగానే పరిపాలన సజావుగా సాగటం లేదని టీఆర్ఎస్ చీఫ్ వివరించారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులను అభివృద్ధిలో డెవలపర్స్‌గా చూస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులను సంతోష పెట్టేలా, వారిని గౌరవించేలా టీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ జాగృతి గత 20 ఏళ్లుగా ఏ కార్యక్రమం చేసిన సరే దాన్ని ముందుండి నడిపిందే ప్రభుత్వ ఉపాధ్యాయులేనని తాను గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. 2023 ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అన్ని చేస్తామని మాటిచ్చారని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు వారిని పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ ఉపాధ్యాయుడు, ప్రభుత్వ ఉద్యోగి సంతోషంగా లేరన్నారు. రాష్ట్రంలో 5 లక్షలకు పైగా మాత్రమే పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే.. మరో 5 లక్షల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని వివరించారు. రిటైర్ అయిన ఉద్యోగులు 2 లక్షల వరకు ఉన్నారని గణాంకాలతో సహా కల్వకుంట్ల కవిత తెలిపారు. వారందరికీ భరోసా ఇచ్చేందుకే ఈ మీటింగ్ పెట్టుకున్నామని ఆమె చెప్పారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికీ ఉచితంగా విద్య, వైద్యం అందాలనే ఉన్నత లక్ష్యాన్ని టీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుందని కవిత స్పష్టం చేశారు. కానీ ఈ కాంగ్రెస్ సర్కార్ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.మన రాష్ట్రంలో దాదాపు 6 వందల మండలాలుంటే 8 మంది మాత్రమే పర్మినెంట్ ఎంఈఓలు ఉన్నారని గుర్తు చేశారు. దీంతో ప్రభుత్వ విద్యపై మానిటరింగ్ అనేదే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. హెడ్ మాస్టర్లను, సీనియార్ టీచర్లనే ఎంఈఓలుగా పెడుతున్నారంటూ రేవంత్ ప్రభుత్వ వైఖరిని ఈ సందర్భంగా ఎండగట్టారు. విద్యార్థులకు పేషీయల్ రికగ్నేషన్ అంటూ రిపోర్ట్‌లు అంటూ టీచర్లు పాఠాలు చెప్పకుండా చేస్తున్నారని చెప్పారు. ఇక ఒకే టీచర్ ఉన్న స్కూళ్లలో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. టీచర్లకు సీనియారిటీని బట్టి ఇవ్వాల్సిన ప్రమోషన్లు కూడా ఇవ్వటం లేదన్నారు.

## అసైన్డ్ భూములపై రేవంత్ ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి: ఎంపీ రఘునందన్ రావు

ఢిల్లీ,

తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో 22ఏపై చర్చ జరుగుతుందని ప్రజలు భావించారని.. కానీ అలా ఎందుకు జరగలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. గుడులు, బడులు, దేవస్థానాల భూములు, ప్రభుత్వ భూములు రిజిస్టర్ చేయొద్దని 22 ఏ చట్టం తీసుకువచ్చారని ప్రస్తావించారు. 22ఏపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రిపేర్ కాకుండా అసెంబ్లీకి వచ్చారని విమర్శించారు. 22ఏ గురించి ఎవరు మాట్లాడినా అందరినీ ఒకే గాడిన కట్టడం సరికాదని అన్నారు. తన పార్లమెంట్ పరిధిలోని సింఫనీ హోంలో రిజిస్ట్రేషన్ల సమస్య ఉండటంతో మాట్లాడానని తెలిపారు. బీఆర్ఎస్ నేతలు మాట్లాడారని బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయారనీ ఎలా మాట్లాడారని నిలదీశారు.22ఏలో ఉన్నా 47440 ఎకరాలు ఎక్కడ, ఏ ఊరిలో తొలగించారో మంత్రి పొంగులేటి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో 22 ఏ లో చేర్చిన భూమి తొలగించామంటున్న కాంగ్రెస్ 22 ఏ లో చేర్చిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. 22 ఏ లో కోటి ఎకరాలకు పైగా భూమి ఉందని.. ఇంత భూమి ఎలా చేర్చారు.. ఎలా తొలగిస్తారో పొంగులేటి సమాధానం చెప్పాలని పట్టుబట్టారు. పేదలకు అన్యాయం చేసిన అధికారులపై, కలెక్టర్లపై చర్యలు తీసుకున్నారా లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 22 ఏ లో ఉన్న కోటి రెండులక్షల ఎకరాల భూమి ఎప్పటి వరకు తొలగిస్తారో చెప్పాలని పట్టుబట్టారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కమిటి వేసి 22 ఏ భూముల సమస్యను పరిష్కరించాలని కోరారు.

## వెయ్యి రోజుల పాలనపై సమాధానం చెప్పలేక మాపై దాడులు చేస్తారా?.. రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ధ్వజం

ఢిల్లీ,

వెయ్యి రోజుల తర్వాత తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక తమపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దాడులకు తెగబడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలను కూడా లెక్క చేయకుండా పోరాడిన నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ ఇంటిపైన దాడి చేస్తారా.? అని ఆగ్రహించారు. ఈరోజు (మంగళవారం) ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. ఆ తర్వాత ఈ దాడిని ఆపాలని పోలీస్ స్టేషన్‌కు వెళ్తే తమపై కూడా దాడి చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. నిన్న మళ్లీ సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లోపల తన పీఆర్వో, పీఏలపై 15 మందితో దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించిందని విమర్శించారు.
ఆ దాడికి ప్రయత్నించింది గుండాలా?, పోలీసులా?..
నిన్న పోలీస్ స్టేషన్‌లో దాడికి ప్రయత్నించింది గుండాలా?, పోలీసులా?, మఫ్టీలో వచ్చి దాడి చేసిన వారు ఎవరో తేలాలి? అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ టీచర్లకు గౌరవం ఏదీ?

## పేరుకే టీచర్లు.. పనిభారం మాత్రం కొండంత

## బీఎల్ఓ విధుల నుంచి తొలగించాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

## రూ.18 వేల హామీ ఏమైంది.. రూ.13 వేలే వస్తున్నాయని ఆవేదన

## పని ఒత్తిడితో అంగన్వాడీ టీచర్ మృతి.. కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

పేరుకే అంగన్వాడీ టీచర్లు.. కానీ విధులు మాత్రం లెక్కలేనన్ని. చిన్నారులకు విద్యాబోధన, పోషకాహారం అందించడం, గర్భిణులు, బాలింతల పర్యవేక్షణతో పాటు ఇంటింటి సర్వేలు, ఎన్నికల విధులు, వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు అప్పగిస్తూ తీవ్ర పని ఒత్తిడికి గురిచేస్తున్నారని జోగులాంబ గద్వాల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సుమారు 736 మంది అంగన్వాడీ టీచర్లు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. అదనపు బాధ్యతలతో తమ అసలు విధులకు న్యాయం చేయలేకపోతున్నామని పేర్కొంటూ మంగళవారం గద్వాల కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా బీఎల్ఓ విధుల నుంచి తమను వెంటనే తప్పించాలని డిమాండ్ చేశారు.

**ఒక వ్యక్తి.. రెండు పనులు ఎలా?**

అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను చూసుకోవడంతో పాటు బీఎల్ఓగా మరో శాఖకు సంబంధించిన బాధ్యతలు నిర్వహించడం తమకు సాధ్యం కాదని టీచర్లు స్పష్టం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాల పనులతో ఒత్తిడి పెరుగుతోందని, కేంద్ర కార్యకలాపాలు సక్రమంగా



నిర్వహించేందుకు సమయం లేకుండా పోతోందని వాపోయారు. "మేము పదో తరగతి వరకు చదివాం. కానీ డిగ్రీ చదివిన వారికి అప్పగించాల్సిన స్థాయిలో పనులు మాపై మోపుతున్నారు. మాకు మొదట కేటాయించిన అంగన్వాడీ విధులకే పరిమితం చేయాలి. కొత్తగా అప్పగిస్తున్న బీఎల్ఓ బాధ్యతలను రద్దు చేయాలి" అని టీచర్లు కోరారు.

**పర్యవేక్షణ పేరుతో వేధింపులా?**

బీఎల్ఓ విధుల్లో ఉన్న సిబ్బందిపై పర్యవేక్షణ పేరుతో కొందరు అధికారులు, సూపర్‌వైజర్లు నిరంతరం ఒత్తిడి తెస్తున్నారని అంగన్వాడీలు ఆరోపించారు. గద్వాల కు చెందిన ఓ అంగన్వాడి టీచర్ ను సూపర్‌వైజర్ వీరేష్ తరచూ ఫోన్ చేసి ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, డ్యూటీకి వెళ్లారా, ఎన్ని పనులు పూర్తయ్యాయి అంటూ ప్రశ్నిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అధికారుల వేధింపులు, పని ఒత్తిడి కారణంగా అంగన్వాడీ సిబ్బంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**పని ఒత్తిడితో మృతి.. బాధ్యత ఎవరిది?**

ఇటీవల పని ఒత్తిడి, టెన్షన్ కారణంగా ఓ అంగన్వాడీ టీచర్ మృతి చెందిన ఘటనను టీచర్లు ప్రస్తావించారు. "ఒక అంగన్వాడీ టీచర్ చనిపోతే బాధ్యత ఎవరిది? ఆమె కుటుంబాన్ని ఆదుకునేది ఎవరు?" అంటూ ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇప్పటికే ముగ్గురు అంగన్వాడీ సిబ్బంది రాజీనామా చేసినట్లు వారు తెలిపారు.

**రూ.18 వేల హామీ ఏమైంది?**

అంగన్వాడీ టీచర్లకు రూ.18 వేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చినా ప్రస్తుతం రూ.13 వేలే అందుతున్నాయని టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, గౌరవ వేతనం పెంచడంతో పాటు పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

రిటైర్మెంట్ ప్రయోజనాలు.. సెలవులపై స్పష్టత ఏది?

ఏళ్ల తరబడి సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లకు పదవీ విరమణ సమయంలో తగిన ప్రయోజనాలు కల్పించాలని కోరారు. సెలవులు తీసుకున్న సందర్భాల్లో జీతం కోత విధిస్తున్నారని ఆరోపిస్తూ, మహిళా ఉద్యోగులుగా తమకు అవసరమైన సెలవులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**రక్షణ కల్పించాలి**

అంగన్వాడీ టీచర్లపై అదనపు పనిభారం తగ్గించి, బీఎల్ఓ వంటి ఇతర శాఖల బాధ్యతల నుంచి వెంటనే విముక్తి కల్పించాలని, గౌరవ వేతనం పెంచాలని, సెలవులు, రిటైర్మెంట్ ప్రయోజనాలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని టీచర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "అంగన్వాడీ కేంద్రాల నిర్వహణే మా ప్రధాన బాధ్యత. అదే పనిని సక్రమంగా చేసుకునే అవకాశం కల్పించాలి. అదనపు బాధ్యతలతో మా ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు. ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీ టీచర్లను రక్షించాలి" అని వారు కోరారు.




# సెప్టెంబర్ 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం .. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

సెప్టెంబర్ 17న ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్ర పటానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి...

**జిల్లా ఉప వైద్యాధికారి డా.ఎన్.శ్రీనివాస్**

రాయికల్, సెప్టెంబర్ 15(అక్షర కలం): సీజనల్ వ్యాధులపై



అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ అన్నారు.. మంగళవారం వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జ్వర పిడితులను గుర్తించి పరీక్షలు నిర్వహించాలని సూచించారు.. పారిశుద్ధ్యం, క్లోరినేషన్ కార్యక్రమాలపై పంచాయతీ సిబ్బందితో కలిసి పర్యవేక్షించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో వైద్యధికారి డాక్టర్ సతీష్, సర్పంచ్ బండారి మానస, సిబ్బంది తదితరులు ఉన్నారు

# స్వాతి నక్షత్రం రోజున నరసింహుడి గిరిప్రదక్షిణ

## భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.. ప్రతి నెల నిర్వహణకు నిర్ణయం

**రాయికల్, సెప్టెంబర్ 15 (అక్షర కలం):**

భూపతిపూర్ గ్రామంలోని నక్కలగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం భక్తులు భక్తిశ్రద్ధలతో గిరిప్రదక్షిణ నిర్వహించారు. గోవింద నామస్మరణతో భక్తులు గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేస్తూ స్వామివారిని కొలిచారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ ఆధ్వర్యంలో భక్తులు ధర్మగ్రంథాలను తలపై ధరించి స్వామివారి గుట్ట చుట్టూ నాలుగో గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తుల కొంగుబంగారంగా నిలిచి కోరిన కోర్కెలు తీర్చుతున్నాడనే విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ



అర్చకులు కాకుస్తం వెంకటరమణ, కాకుస్తం వెంకటకృష్ణ మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెల స్వాతి నక్షత్రం రోజున గిరిప్రదక్షిణ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటాడని, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ కొండగట్టు గిరిప్రదక్షిణలో పాల్గొంటున్న క్రమంలో స్వగ్రామమైన భూపతిపూర్‌లోనూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణ చేపట్టాలనే సంకల్పం కలిగిందన్నారు. స్వామివారి అనుగ్రహంతో జూన్ 25, 2026న జ్యేష్ఠ శుక్లపక్షం, స్వాతి నక్షత్రం రోజున భక్తులతో కలిసి తొలి గిరిప్రదక్షిణ నిర్వహించినట్లు తెలిపారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, సర్వసంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. ప్రతి నెల జరిగే గిరిప్రదక్షిణకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం పొందాలని అర్చకులు కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం మహేందర్–భావన, అర్చకులు వెంకటకృష్ణ, నాయకులు జక్కుల సాగర్, క్యాతం రాజారెడ్డి, నారాయణ, మల్లయ్య, నర్సారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్‌తో పాటు పలువురు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న సేవలో దేశాయిపల్లి గ్రామవాసులు..



**వీణవంక, సెప్టెంబర్ 15 ( అక్షర కలం ):**

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన భక్తులు శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో సేవలందిస్తున్నారు. దేశాయిపల్లి గ్రామానికి చెందిన పలకల శోభ,కాసం శైలజా రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది భక్తులు మల్లికార్జున సేవలో నిమగ్నమయ్యారు. వీరు దైవ సన్నిధిలో సేవకై అన్నవరం, తిరుపతి, భద్రాచలం, కొండగట్టు, వేములవాడ ఆలయాలలో సేవలందిస్తూ, గ్రామ ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. వారు మాట్లాడుతూ... హిందూ ధర్మ ప్రచారానికి, హిందూ దేవుళ్ళ పరిరక్షణకై, హిందూ దేవాలయాలలో సేవ చేయడం, మా భక్తుల అదృష్టమని, దైవ సంకల్పంతో సకల కార్యాలు నెరవేరుతాయని, ఎల్లప్పుడు దైవ సన్నిధిలో సేవ చేయడం హిందువులు అలవర్చుకోవాలని, ప్రతి గ్రామంలో ప్రజలు భక్తిపారవశంతో ప్రతి ధార్మిక ఉత్సవాలలో ఉత్సాహంగా పాల్గొనాలి. మన పురాణ ఇతిహాసాలైన మహాభారతం, రామాయణం, భాగవతంలో అంటి మహా గ్రంథాలలో పరమార్థం ఎంతో ఉందని,కలికాల ప్రపంచంలో భక్తి, ముక్తి అనే భావంతో మనుషుల మనుగడ ఎంతో ప్రాముఖ్యమైనదన్నారు.

# ప్రమాదకరంగా కల్వర్టు.. గుంతలమయంగా రోడ్డు

**వీణవంక, సెప్టెంబర్ 15 ( అక్షర కలం ):**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలోని ఊరు చెరువు మత్తడి వద్ద ఉన్న కల్వర్టుతో పాటు ఆముదాలపల్లికి వెళ్లే ప్రధాన రహదారిపై భారీగా గుంతలు ఏర్పడి ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ దారి నుంచి జగ్గయ్యపల్లి, జమ్మికుంట, కేశవపట్నం, కరీంనగర్ వెళ్లే ప్రయాణికులు వాహనదారులు వెళ్తుంటారు. కల్వర్టుపై పెద్ద ఎత్తున ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. చిన్నపాటి వర్షం కురిసినా



చాలు, రోడ్డుపై ఉన్న గుంతల్లోకి భారీగా నీరు చేరి కల్వర్టు మొత్తం బురదమయంగా మారుతుంది, నీటితో నిండిన గుంతల లోతు తెలియక

వాహనదారులు ప్రయాణికులు రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. చినుకు పడితే చాలు ఈ



దారిలో వెళ్లడమే ఒక పెద్ద సాహసంగా మారిందని, రోజువారీ ప్రయాణం నరకప్రాయంగా తయారైందని వాపోతున్నారు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ కల్వర్టుకు మరియు ఆముదాలపల్లి కి వెళ్లే రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు..

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం.

**రాయికల్, సెప్టెంబర్ 15(అక్షర కలం):**

రాయికల్ మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం మంగళవారం రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో ఘనంగా నిర్వహించారు. విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల అభ్యున్నతికి మరియు పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేసిన 30 మంది ఉపాధ్యాయులను, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ లను సత్కరించి పురస్కారాలు సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ నాగార్జున యంపిడివో బి.చిరంజీవి, యం.పి.ఓ.సుష్మ,మున్సిపల్ కౌన్సిలర్ పుర్రె శ్రీధర్ నాయకులు తురగా శ్రీధర్ యంఇఓ శ్రీపతి రాఘవులు హాజరయ్యారు.రాయికల్ మండల విద్యారంగంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలను వారు అభినందించారు. మండలాన్ని విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి



చేయాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయుల నిబద్ధత, కృషి, సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులకు పలువురు అభినందనలు తెలిపారు.

# ఐడీఎస్ఎంటీ కాలనీలో ఘనంగా వినాయక ప్రతిష్ఠాపన

**గద్వాల్ టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఐడీఎస్ఎంటీ కాలనీలో వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా మండపాన్ని ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలు, అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దారు. కాలనీ వాసుల సమక్షంలో గణనాథుడిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని జంటలను వినాయకుడి సన్నిధిలో కూర్చోబెట్టి వారి చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

**మహిళలకు కుంకుమార్చన**

ఐడీఎస్ఎంటీ కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు

**ఐకమత్యంతో ఉత్సవాలు**

ఐడీఎస్ఎంటీ కాలనీ వినాయక నిమజ్జన కమిటీ అధ్యక్షుడు రవి కిషోర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. కాలనీ ప్రజలంతా సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఐదు రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వినాయక భజనలు, పూజా కార్యక్రమాలతో కాలనీ మారుమోగాలని ఆకాంక్షించారు.వినాయక



నిమజ్జనం పూర్తయ్యే వరకు కాలనీ వాసులంతా కలిసిమెలిసి, ఐకమత్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, హనుమంతు, ఏబీఎన్ వెంకటేష్, సూరి, ఉష కుమార్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# బ్రిక్స్‌కు సరికొత్త దిశ..

ప్రపంచ ఆర్థిక, రాజకీయ యవనికపై శరవేగంగా మారుతున్న సమీకరణల నడుమ భారత్ మరో చారిత్రక ఘట్టానికి ఆతిథ్యమిస్తోంది. ఢిల్లీ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు విశ్వశాంతికి, ప్రపంచ మానవాళి సంక్షేమానికి సరికొత్త దిశను నిర్దేశిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ... ఆహారం, ఇంధనం, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, కీలకమైన సరఫరా వ్యవస్థల పరిరక్షణే లక్ష్యంగా ఈ రెండు రోజుల సదస్సు సాగుతుంది. సవాళ్లతో కూడుకున్న ప్రపంచ పరిస్థితులలో ఒక బలమైన అనుసంధానకర్తగా తన నాయకత్వాన్ని చాటుకునేందుకు భారత్ ముందుకు సాగుతుంది. మరోవైపు ఈ ఏడాది బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం చారిత్రాత్మకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. బ్రిక్స్ ఏర్పడి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో.. ఈ వేదిక ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెడుతోందన్నారు. 20 ఏళ్ల వయసు మానవ జీవితంలో పరిపక్వత, బాధ్యతలు పెరిగే దశకు సంకేతమని.. అదే విధంగా బ్రిక్స్ కూడా తన పరిణతి దశకు చేరుకుందని ప్రధాని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ వేదికపై బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ఎవరికీ వ్యతిరేకంగా కాకుండా.. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్నదే బ్రిక్స్ విధానంగా




ఉండాలని ఆయన అన్నారు. సభ్య దేశాల మధ్య ఐక్యత, ఏకాభిప్రాయాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రసంగంతో ప్రారంభమైంది.

బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ప్రపంచ పాలనలో సంస్కరణలు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం, ఆర్థిక సంస్థల్లో మార్పులు వంటి అంశాలపై ప్రధాని మోదీ తన ప్రసంగంలో స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాబోయే 20 ఏళ్లకు బ్రిక్స్ ఒక కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత ప్రజా కేంద్రిత, మానవతా ప్రథమ విధానం ఆధారంగా కొనసాగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. సౌలభ్యం, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం తమ ప్రాధాన్యతలని వెల్లడించారు. ప్రపంచ పాలనలో సంస్కరణలకు సంబంధించి సమగ్ర రోడ్‌మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోడ్‌మ్యాప్‌కు ప్రాతినిధ్యం, స్పందన/జవాబుదారీతనం, నియమాల రూపకల్పన అనే మూడు అంశాలు ప్రాతిపదికగా ఉండాలని సూచించారు. ప్రపంచ వ్యవస్థలో అన్ని దేశాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండాలని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలు మరింత సమగ్రంగా ఉండాలని ఆయన అన్నారు.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలను ఇకపై వాయిదా వేయకూడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిర్దిష్ట కాలపరిమితి, స్పష్టమైన ఫలితాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పరిస్థితులు మారుతున్నప్పటికీ అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్య వ్యవస్థ మాత్రం మార్పులకు అనుగుణంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న దేశాలకు గ్లోబల్ ఎకనామిక్ గవర్నెన్స్‌లో తగిన పాత్ర లభించాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పదవులు, విధాన ప్రాధాన్యతలు నేటి ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి కీలకంగా ఉన్న దేశాలు.. ప్రపంచ ఆర్థిక పాలనను రూపొందించే ప్రక్రియలో కూడా తగిన స్థానం పొందాలని స్పష్టం చేశారు.రాబోయే 20 ఏళ్లకు కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో బ్రిక్స్ ముందుకు సాగాలని ప్రధానమంత్రి మోదీ ప్రతిపాదించారు. ప్రతి ఏడాది బ్రిక్స్ అధ్యక్ష పదవి మారుతున్నప్పటికీ.. దీనివల్ల సంస్థాగత కార్యక్రమాల వేగం తగ్గకూడదన్నారు. ఇందుకోసం 'కొనసాగింపు మరియు అమలు యంత్రాంగం' ఏర్పాటు చేయాలని భారత్ ప్రతిపాదిస్తోందని తెలిపారు. దీని కింద బ్రిక్స్ కార్యక్రమాలు, నిర్ణయాలు, ఫలితాలను ట్రోయికా ద్వారా పర్యవేక్షించవచ్చని సూచించారు. ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కొనే విషయంలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందువరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియల్లో మాత్రం వెనుకబడి ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. 'విశేషాధికారాల పిరమిడ్'ను 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రతి దేశం గొంతు వినిపించేలా, ప్రతి సభ్యుడికి భాగస్వామ్యం ఉండేలా ప్రపంచ వ్యవస్థ మారాలని అన్నారు. అంతర్జాతీయ నిర్ణయాల్లో మానవాళి అభివృద్ధినే కేంద్రంగా ఉంచాలని ప్రధాని స్పష్టం చేశారు.మొత్తంగా.. బ్రిక్స్ 20 ఏళ్ల ప్రయాణాన్ని కొత్త దశగా అభివర్ణించిన ప్రధాని మోదీ.. రాబోయే రెండు దశాబ్దాలకు సంస్థను మరింత ప్రభావవంతమైన, సమగ్ర, ఫలితాల ఆధారిత వేదికగా మార్చేందుకు భారత్ తరఫున పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సంస్కరణలు, గ్లోబల్ ఆర్థిక సంస్థల్లో మార్పులు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం వంటి అంశాలపై మోదీ ప్రసంగం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏదేమైనా ఈసారి భారత్ లో జరిగే ఈ సదస్సుపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నేడు రెండవ రోజు జరిగే పరిణామాలపైనే ఎక్కువగా దృష్టి సారించ వచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కావాలి....

- ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యసాధనలో ముందుండాలి....
- మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలి....
- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....

మెదక్, సెప్టెంబర్ 15(అక్షర కలం)

రామాయంపేట మండలం అక్కన్నపేట మండలంలో ప్రీ ప్రైమరీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కావాలని, ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యసాధనలో ముందుండాలని,మధ్యాహ్న భోజనం నాణ్యతతో విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రోజున రామాయంపేట మండలం అక్కన్నపేట మండలంలో ప్రీ ప్రైమరీ , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని విద్యార్థులతో పాటు క్లాస్ రూమ్ లో కూర్చుని టీచర్ బోధనను అలాగే విద్యార్థులు మన్నన చేసుకునే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డి పి ఆర్ ఓ రామచంద్ర రాజ్, సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్అండ్‌బీ అధికారులు.. ఈ గుంతలు పూడ్చేది ఎప్పుడు....?

- చిన్న ఘనపూర్ నుంచి రంగంపేట, సంగాయిపేట, పోతాంశెట్టిపల్లి చౌరస్తా వరకు అధ్వానంగా రహదారి....
- ప్రయాణికులు, వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు.. వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్....

కొల్చారం, సెప్టెంబర్ 15(అక్షర కలం)

మెదక్--సంగారెడ్డి ప్రధాన రహదారి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణికులు, వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొల్చారం మండల పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామ శివారు నుంచి రంగంపేట, సంగాయిపేట, పోతాంశెట్టిపల్లి చౌరస్తా వరకు రహదారి అనేక చోట్ల గుంతలు గుంతలుగా మారడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రధాన రహదారి కావడంతో నిత్యం ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు



సాగిస్తుంటాయి. అయితే రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనాలను సురక్షితంగా నడపడం కష్టంగా మారిందని వాహన చోదకులు చెబుతున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు పక్కకు మళ్లడం, ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించుకోవడం ఇబ్బందిగా మారుతోందని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు గుంతల కారణంగా ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసిన సమయంలో గుంతల్లో నీరు నిలిచిపోవడంతో అవి కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని చెబుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని పేర్కొన్నారు. రహదారి గుంతలమయంగా మారడంతో వాహనాల వేగం తగ్గిపోవడంతో పాటు ప్రయాణ సమయం కూడా పెరుగుతోందని ప్రయాణికులు వాపోతున్నారు. గుంతల కారణంగా వాహనాల టైర్లు, ఇతర విడిభాగాలు దెబ్బతింటున్నాయని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ రహదారిపై ప్రయాణించే వారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు. చిన్న ఘనపూర్ గ్రామ శివారు నుంచి రంగంపేట, సంగాయిపేట, పోతాంశెట్టిపల్లి చౌరస్తా వరకు ఉన్న రహదారిని సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు వెంటనే పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. కేవలం తాత్కాలికంగా గుంతలను పూడ్చడం కాకుండా రహదారిని పూర్తిస్థాయిలో పరిశీలించి అవసరమైన చోట నాణ్యమైన మరమ్మతులు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతిరోజూ వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారి కావడంతో అధికారులు ఇకనైనా స్పందించి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. "ఆర్అండ్‌బీ అధికారులు.. ఈ గుంతలు పూడ్చేది ఎప్పుడు?" అంటూ ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

# గ్రామాలు చీకట్లో పాలకులు వెలుగుల్లో

### టీఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్‌కుమార్

గద్వాల టౌన్ అక్షరకలం:

రైతులకు 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ హామీని అమలు చేయడంలో విఫలమై రైతులను మోసం చేస్తోందని తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్‌కుమార్ ఆరోపించారు. ఇది రైతు సంక్షేమాన్ని పట్టించుకోని రైతు దగా ప్రభుత్వం అని విమర్శించారు.గద్వాల అగ్రహారం సమీపంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రైతులతో కలిసి విద్యుత్ సమస్యలపై నిరసన చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఈకి వినతిపత్రం అందజేసి కరెంట్ కోతలు, లోఓల్టేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ.. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోఓల్టేజీ కారణంగా రైతుల వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని, దీంతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. రాత్రివేళల్లో విద్యుత్ కోసం రైతులు పొలాల్లో పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంటల దిగుబడిపై కూడా ప్రభావం పడుతోందన్నారు.రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపులో నిర్లక్ష్యం, పంట రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం వంటి అంశాలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై కూడా రంజిత్‌కుమార్ విమర్శలు చేశారు. పార్టీలు మారడంపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై లేదని ఆరోపించారు. అధికార పార్టీలో రెండు పవర్ సెంటర్లు ఉన్నప్పటికీ నియోజకవర్గ అభివృద్ధిలో ఆశించిన మార్పు కనిపించడం లేదన్నారు"గ్రామాలు చీకట్లలో ఉంటే పాలకులు మాత్రం వెలుగుల్లో ఉన్నారు" అంటూ ఆయన ఎద్దేవా చేశారు. రైతుల మోటార్లు కాలిపోవడం, లోఓల్టేజీ, విద్యుత్ కోతలు వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలు, రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రంజిత్‌కుమార్ హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బుచ్చిబాబు, రంగస్వామి, వెంకట్రాములు, విష్ణు, గోవిందు, బలరాం నాయుడు, రవి, సలీం, సుభాష్, లక్ష్మన్న, గోపాల్, మీసాల కిష్టన్న, చిన్న రాముడు, జమ్మన్న, విజయ్, భీమన్‌గౌడ్, దయాకర్, వెంకటేష్, అమ్రేష్, వాసు, నర్సింహా, సర్వేష్, రాము, మల్దకల్ ఆంజనేయులు తదితరులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మరికల్ ,వాడవాడలా వెలసిన గణనాథులు:

- భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న లంబోదరుడు.:
- మరికల్ మండలంలో ఆధ్యాత్మిక కోలాహలం :

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్, 15)

మరికల్ మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకుని భక్తులు, వివిధ ఉత్సవ కమిటీల సభ్యులు వాడవాడలా, ప్రతి చౌరస్తాలోనూ నూతన గణేష్ విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. మంగళవాయిద్యాలు, డోలు వాయిద్యాలు, గణనాథుడి జై జేద్వానుల నడుమ విగ్రహాల ఊరేగింపు నిర్వహించి మండపాల వద్ద కొలువుదీర్చారు.

వేదమంత్రాల నడుమ ప్రథమ పూజలు అందుకున్న గణనాథులు:

గణేష్ మండపాల వద్ద అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ వినాయక విగ్రహాలకు ప్రాణప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. లంబోదరుడికి ఇష్టమైన కుడుములు, మోదకాలు, లడ్డూలను నైవేద్యంగా సమర్పించి భక్తులు పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే అబాలగోపాలం కొత్త బట్టలు ధరించి భక్తి శ్రద్ధలతో మండపాల వద్దకు చేరుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజల అనంతరం భక్తులకు భారీగా తీర్థప్రసాదాల అందజేశారు

ఆధ్యాత్మిక శోభతో సర్వ మండల వీధులు:

మండలంలోని ప్రతి గ్రామంలో, ప్రతి వీధి రంగురంగుల విద్యుత్ దీపాలు, తోరణాలు, సుందరమైన పండళ్లతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యువకులు, మహిళలు ఉత్సాహంగా భజన కార్యక్రమాలు, కోలాటాలతో మండపాల వద్ద సందడి చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీసులు సూచించిన నిబంధనల నడుమే ఉత్సవ కమిటీ సభ్యులు ప్రశాంత వాతావరణంలో ఈ వేడుకలను నిర్వహించారు. రాబోయే తొమ్మిది రోజుల పాటు మండలంలో భక్తి రసం ఉట్టిపడనుంది. భక్తిశ్రద్ధలు నడుమ ఎంతో ఉత్సాహంగా జరిగే ఈ వేడుకలు అందరికీ కనుల విందుగా, భక్తి శ్రద్ధలతో, సాగాలని కోరుకుంటూ.... మరికల్ మండల ప్రజలు....



# వ్యభిచార ముఠా నిర్వాహకుడిపై పీడీ యాక్ట్ ప్రయోగం: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోమహిళలను వ్యభిచారంలోకి దింపి ఆర్థిక లాభాలు పొందుతున్న బత్తుల బాలకృష్ణ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పీడీ యాక్ట్ కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేశారు.

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం,చిరుమర్రి గ్రామానికి చెందిన నిందితుడు బత్తుల బాలకృష్ణ, 30సం,,ఆర్థిక లాభాల కోసం జిల్లాలో వ్యభిచార గృహాలను నిర్వహిస్తూ,మహిళలను వ్యభిచారంలోకి తీసుకువచ్చే అసాంఘిక, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నిందితుడు బాలకృష్ణపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఖమ్మం టూ టౌన్, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో, అనైతిక రవాణా, వ్యభిచార నిరోధక చట్టం కింద కేసులు నమోదయ్యాయి. 2026 జనవరి 6న విశ్వసనీయ సమాచారం మేరకు ఖమ్మం గాంధీచౌక్‌లోని ఓ లాడ్జిలోని గది ని పోలీసులు దాడి చేశారు. వ్యభిచార కార్యకలాపాల కోసం లాడ్జిలో గది పొందేందుకు అధిక మొత్తంలో డబ్బు చెల్లించినట్లు తెలిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు బాలకృష్ణ, మెరెడ్డి సత్యవతి, లాడ్జి మేనేజర్ అలకుంట్ల శ్రీకాంత్ తో కలిసి కుట్రపూరితంగా వ్యవహరించినట్లు తెలిపారు. కాకినాడ కు చెందిన మహిళను ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొనివ్యభిచారంలోకి తీసుకువచ్చినట్లు,ఖమ్మంకు తరలించి లాడ్జి గదిలో ఉంచి, కస్టమర్ల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైంది.నిందితుడి నేర ప్రవర్తనను నిరోధించేందుకు శాంతిభద్రతల పరిరక్షణ, ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం, 1986 (పీడీ యాక్ట్) సెక్షన్ 3(2) కింద నిర్బంధ ఉత్తర్వులు జారీ చేసి చంచల్‌గూడ సెంట్రల్ జైలు కు తరలించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# బ్యాటింగ్ లైనప్‌పై టీమిండియాకు తలనొప్పే

అఫ్ఘానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో బ్యాటింగ్ లైనప్‌ను ఎంచుకోవడం టీమిండియాకు తలనొప్పేనని సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా తిలక్ వర్మను ఏ స్థానంలో ఆడిస్తారని, అతని ఎంపిక సవాల్‌గా మారుతుందని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లతో కూడిన భారత బ్యాటింగ్ లైనప్‌లో తిలక్ వర్మ బ్యాటింగ్ స్థానంపై సందేహాలు నెలకొన్నాయని డివిలియర్స్ చెప్పుకొచ్చాడు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని భారత టీ20 జట్టు.. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో ఘోర పరాజయాలను చవిచూసింది. ఆరు మ్యాచ్‌ల్లో చిత్తయ్యింది. ఆ తర్వాత జింబాబ్వే పర్యటనలో 3-0తో సిరీస్‌ను గెలుచుకుంది. సెప్టెంబర్ 13 నుంచి సొంతగడ్డపై అఫ్ఘానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ అనంతరం జపాన్‌తో చారిత్రాత్మక టీ20తో పాటు అక్కడే జరిగే ఆసియా గేమ్స్ 2026లో పాల్గొననుంది. టీమిండియా కాంబినేషన్ గురించి తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన డివిలియర్స్.. తిలక్ వర్మ బ్యాటింగ్ స్థానంపై సందేహం వ్యక్తం చేశాడు. 'బ్యాటర్లను ఎంపిక చేయడంలో కచ్చితంగా కొన్ని సమస్యలు ఉంటాయి. జట్టులో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీ, తిలక్ వర్మ ఉన్నారు. ఇక్కడే టీమ్ కాంబినేషన్ ఎంచుకోవడం కొంచెం కష్టం అవుతుంది. తిలక్ వర్మ ఏ స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు? ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత తిలక్ వర్మ 10 ఇన్నింగ్స్‌ల్లో 159.36 స్ట్రైక్‌రేట్‌తో 255 పరుగులు చేశాడు. అయితే అతను కేవలం మూడు సార్లు మాత్రమే 50 పరుగుల మార్కును దాటాడు. ఇది అతని బ్యాటింగ్‌లోని నిలకడలేనితనాన్ని సూచిస్తుంది. ఇది చాలా బలమైన జట్టు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ సరైన సమతుల్యతను సాధించడం కష్టం. ఇది టీ20 మ్యాచ్ కాబట్టి, వారు జట్టులోని చిన్న మార్పులు చేసి ఆడవచ్చు. ఆటగాళ్ల పాత్రలు వేర్వేరుగా ఉన్నప్పటికీ.. అఫ్ఘానిస్థాన్ వంటి ప్రమాదకరమైన జట్టును ఎదుర్కోబోతున్నందుకు ప్రతీ ఆటగాడి బాధ్యతను గుర్తు చేయడం చాలా కీలకం.'అని డివిలియర్స్ అభిప్రాయపడ్డాడు.

# మళ్లీ పూర్తి రిథమ్ సాధించా..

## భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్

శ్రీలంక టూర్ సందర్భంగా తన బౌలింగ్ వేగం, రిథమ్ పడిపోవడంపై భారత స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ పెదవి విప్పాడు. రెండు నెలల పాటు ఆటకు పూర్తిగా దూరంగా ఉండటం వల్లే క్రీజులో ఇబ్బంది పడ్డానని, అయితే దులీప్ ట్రోఫీ ఫైనల్లో సుదీర్ఘ స్పెల్స్ వేయడం ద్వారా తిరిగి పాత లయను అందుకున్నానని తెలిపాడు. శ్రీలంకతో జరిగిన రెండు టెస్టుల సిరీస్‌లో సిరాజ్ సాధారణంగా వేసే 140 కిలోమీటర్ల వేగానికి బదులు కేవలం 120ల వేగంతోనే బంతులు విసిరాడు. నాలుగు ఇన్నింగ్స్‌లలో కలిపి 44 ఓవర్లు వేసినప్పటికీ బ్యాటర్లను ఏమాత్రం ఇబ్బంది పెట్టలేకపోయాడు. దీనిపై దులీప్ ట్రోఫీ ఫైనల్ అనంతరం సిరాజ్ మాట్లాడుతూ, "రెండు నెలల సుదీర్ఘ బ్రేక్ తర్వాత నేరుగా మ్యాచ్‌లోకి అడుగుపెట్టడంతో నా రిథమ్ దెబ్బతింది. నేను పూర్తిగా రిథమ్‌పై ఆధారపడే బౌలర్‌ని. శరీర కదలికలు సమన్వయంలో లేకపోతే క్రీజులో వేగం చూపించలేను. నా రన్‌అప్‌లో కొన్ని అడుగులు చిన్నవిగా, మరికొన్ని పెద్దవిగా పడటంతో ఫ్లో మిస్సయి పేస్ తగ్గింది" అని వివరించాడు. జూన్ 8న అఫ్ఘానిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్ట్ ముగిసిన తర్వాత రెండు నెలల విశ్రాంతి తీసుకుని ఆగస్టు 7న శ్రీలంక పర్యటనకు సిరాజ్ వెళ్లాడు. అయితే చేపాక్‌లో ఈస్ట్ జోన్‌తో జరిగిన ఫైనల్లో సౌత్ జోన్ తరఫున 41 ఓవర్ల పాటు బౌలింగ్ చేయడం ద్వారా రాబోయే కఠినమైన సీజన్‌కు తన శరీరం పూర్తిగా సిద్ధమైందని సిరాజ్ భావిస్తున్నాడు. "ఇక్కడ అంతా దారికొచ్చింది, దాంతో సహజంగానే పేస్ పెరిగింది. కొలంబో టెస్ట్ తర్వాత కేవలం వారం రోజుల్లోనే చెన్నైకి వచ్చి భానుడి ప్రతాపంలో బౌలింగ్ చేయడం చాలా కష్టమనిపించింది. కానీ దేశానికి ఆడుతున్నప్పుడు ఎలాంటి సాకులు చెప్పకూడదు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్లు రాకపోయినా, పడిన కష్టం అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో తప్పక ఫలితాన్ని ఇస్తుంది. నా పదేళ్ల కెరీర్‌లో ఎప్పుడూ రెండు నెలల బ్రేక్ తీసుకోలేదు. నా శరీరం ఎక్కువ ఓవర్లు వేస్తేనే మెరుగ్గా స్పందిస్తుంది" అని అన్నాడు. ఈ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ప్రత్యర్థి ఈస్ట్ జోన్ తరఫున ఆడిన తన పాత భాగస్వామి మహమ్మద్ షమీతో సిరాజ్ కాసేపు మాట్లాడాడు. ఈ సంభాషణ గురించి షమీ స్పందిస్తూ, "మొదటి ఇన్నింగ్స్‌లో సిరాజ్ తన సహజమైన రిథమ్ కోసం ఇబ్బంది పడ్డాడు. మళ్లీ ఫామ్‌లోకి రావాలంటే నీ సహజమైన బలాలపై మాత్రమే దృష్టి పెట్టాలని అతడికి గుర్తుచేశాను. రన్‌అప్, రిథమ్ సరిగ్గా కుదిరితే లైన్ అండ్ లెంగ్త్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతాయి" అని తెలిపాడు. సీనియర్ బౌలర్ ఇచ్చిన సలహాలు సిరాజ్ రెండో ఇన్నింగ్స్‌లో మెరుగ్గా బౌలింగ్ చేయడానికి తోడ్పడ్డాయి. పూర్తి ఫిట్‌నెస్‌తో పాటు రన్‌అప్ గాడిన పడటంతో రాబోయే న్యూజిలాండ్ సిరీస్‌లో సిరాజ్ మునుపటి వాడివేడి బంతులతో చెలరేగే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రజెంట్ సిరాజ్.. ఎక్కువగా అంతర్జాతీయ టెస్టులు మాత్రమే ఆడుతున్నాడు.






అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# జూనియర్ ఎన్టీఆర్ డాన్స్ అంటే ఇష్టం

ఒకప్పుడు తన అందంతో కుర్రాళ్లను కవ్వించిన భామల్లో రంభ ఒకరు. ఆమె అందం నటన ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అప్పట్లో స్టార్ హీరోల సరసన నటించింది మిప్పించింది. తన అందంతో ఇండస్ట్రీని ఊపేసింది. సినిమాలో హీరోయిన్ గా చేస్తూనే మరో వైపు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది రంభ. అందం అభినయంతో ఉర్రుతలూగించిన రంభ ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటున్నారు. రంభ గతంలో ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు మరోసారి వైరల్ అవుతున్నాయి. ఈ ఇంటర్వ్యూలో తన కెరీర్, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను ప్రేక్షకులతో పంచుకున్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ గురించి కొన్ని ఆసక్తికర కామెంట్స్ చేశారు రంభ. యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొన్నటి వరకు టాలీవుడ్ స్టార్ హీరోగా రాణించిన తారక్, ట్రిపుల్ ఆర్ సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. ఇప్పుడు తారక్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్నారు. ఆయన డాన్స్‌లకు సపరేట్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. టాలీవుడ్‌లో బెస్ట్ డాన్సర్ ఎవరంటే ఎన్టీఆర్ పేరే చెబుతారు. ఎన్టీఆర్ డాన్స్ గురించి ఇప్పటికే చాలామంది సెలబ్రిటీలు ప్రశంసించారు. అలాగే నటి రంభ కూడా తారక్ డాన్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, జూనియర్ ఎన్టీఆర్ నటన అంటే ఎంతో ఇష్టమని తెలిపింది. తాను చేసిన ఐటెం సాంగ్స్ లో నాచోరే నాచోరే సాంగ్ అంటే ఇష్టమని రంభ చెప్పింది. ఎన్టీఆర్ డాన్స్ చేస్తే కన్నార్పకుండా చూస్తామని, ఆయన డెడికేషన్ చూస్తే పిచ్చెక్కుతుందని ఆమె పేర్కొంది. తన దృష్టిలో మైకేల్ జాక్సన్ కన్నా తారక్ బెస్ట్ డాన్సర్ అని రంభ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రంభ మహేష్ బాబు, పవన్ కళ్యాణ్ లతో సినిమా చేయాలనే తన కోరికను కూడా బయటపెట్టింది.



# మహిళలే తాళి ఎందుకు ధరించాలి?

ఫస్ట్ మూవీ సొంతంతో సూపర్ సక్సెస్ అందుకున్న హీరోయిన్ నమిత... ఆ తర్వాత స్టార్ హీరోస్ సరసన నటించారు. పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె... వివాహ సంప్రదాయాలు, మహిళలపై సమాజంలో మోపుతున్న బాధ్యతలు, వివక్షల గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. అసలు పురుషులకు లేని నిబంధనలు మహిళలకే ఎందుకని ప్రశ్నించారు నమిత. 'ఆడవాళ్లే ఎందుకు బొట్టు పెట్టుకోవాలి? మహిళలే తాళి ఎందుకు ధరించాలి? పురుషులకు లేని రూల్స్ మహిళలకే ఎందుకు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. అలాగే, భర్త దీర్ఘాయుష్షు కోసం మహిళలు వరలక్ష్మి వ్రతం చేసే విధానంపైనా నమిత రియాక్ట్ అయ్యారు. నా భర్త సురక్షితంగా దీర్ఘాయుష్షుతో ఉండాలని నేను ఉపవాసం ఉంటాను. కానీ, నా భార్య క్షేమం కోసం భర్త కనీసం ఏడాదిలో ఒక్క రోజైనా కేటాయించాలనే రూల్ ఉందా? సమాజం ఎందుకు అలాంటివి క్రియేట్ చేయలేదు. కట్టు, బొట్టూ విషయంలో అన్నీ రూల్స్ మహిళలకే ఎందుకు? మహిళలు తాళి ధరించాలని ఏ గ్రంథాల్లోనూ లేదు. ఇవన్నీ సమాజం సృష్టించనవే. ఎందులోనూ ఇలాంటి నిబంధనలు లేవు.' అంటూ చెప్పారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'సొంతం' సినిమాతో టాలీవుడ్?లోకి ఎంట్రీ ఇచ్చిన నమిత తనదైన అందం, నటనతో మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత విక్టరీ వెంకటేశ్‌తో జెమినీ చేశారు. రవితేజ, బాలకృష్ణ, శ్రీకాంత్ వంటి స్టార్స్‌తో కలిసి నటించారు. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లోనూ మూవీస్ చేశారు. 2017లో పెళ్లి తర్వాత సినిమాలకు దూరమయ్యారు. చివరగా 2020లో మియా అనే తమిళ మూవీలో నటించారు. రీసెంట్‌గా సోషల్ మీడియాలో యాక్టివ్ అవుతున్నారు. మళ్లీ ఆమె మూవీస్‌లో నటిస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే, దీనిపై నమిత అఫీషియల్‌గా రియాక్ట్ కాలేదు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# యువతను కాపాడుకుందాం

## --డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం --కలెక్టర్ చంద్రశేఖర్

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో మరోసారి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు "మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ జిల్లా స్థాయి కమిటీ" నిర్ణయించింది. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన "మాదక ద్రవ్యాల నియంత్రణ సమన్వయ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా పట్టణస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాదకద్రవ్యాలు, మద్యం, సిగరెట్ల వంటివి ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించి కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించాలి.స్వయం సహాయక మహిళా సంఘాలు ప్రతినెల నిర్వహించే గ్రామైక్య సంఘాలలో మాదకద్రవ్యాల విషయాన్ని ఒక అంశంగా తీసుకొని చర్చించి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు అవసరమైన అవగాహన సామాగ్రిని రూపొందించి పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో నల్గొండ, నకిరేకల్, మిర్యాలగూడ తదితర ప్రాంతాలలో డ్రగ్స్ కేసులు ఎక్కువగా నమోదైనట్లు గుర్తించడం జరిగిందని, ఈ ప్రాంతాలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, మాదకద్రవ్యాల వినియోగం ద్వారా ప్రాణ నష్టం వంటివి జరగకుండా నిరోధించాల్సిన బాధ్యత అందరి పై ఉందని అన్నారు. యువత, విద్యార్థులను మాదకద్రవ్యాలు ఎక్కువగా ఆకర్షిస్తున్నందున వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం, అలాగే డి అడిక్షన్ సెంటర్లో ఉన్నవారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని చెప్పారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా నిర్మించిన డి అడిక్షన్ సెంటర్ ను వెంటనే ప్రారంభించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా ఆసుపత్రి అధికారులను ఆదేశించారు .అలాగే జిల్లాలోని అన్ని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలలు, జిజిహెచ్ తో సహా డ్రగ్ టెస్టింగ్





కిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. మద్యం షాపులలో ప్రత్యేకించి బెల్టు షాపుల్లో మైనర్ల కు మద్యం అమ్మకుండా చర్యలను కట్టుదిట్టం చేయాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో మితిమీరిన మద్యం, పొగాకు, గాంజా వంటివి వినియోగించే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలలో ఎన్ వై కే కో-ఆర్డినేటర్లు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులను నిరంతరం గమనిస్తూ ఉండాలని, ఎవరైనా ఆల్కహాల్ లేదా సిగరెట్లు,మత్తు పదార్థాలు, ఇతర చెడు వ్యసనాల వైపు మళ్లుతున్నట్లయితే వారిని గుర్తించి వెంటనే కౌన్సిలింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేకించి రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్లలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### ---నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది...

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు నిరంతరం కృషి చేస్తున్నప్పటికీ మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్నదని, ముఖ్యంగా చిన్నవయస్కులు మత్తుమందులకు బానిస అవుతున్నారని, ఈ సంవత్సరం 130 నేర కేసులలో చిన్న వయస్సువారి భాగస్వామ్యం ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని నిరోధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వీరు అన్ని రకాల కేసులలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగ్యస్వామ్యం కలిగి ఉన్నట్లు ఆయన చెప్పారు. యువత తప్పుడు మార్గంలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇందులో భాగంగా అవగాహనతో పాటు, మాదక ద్రవ్యాలు వినియోగించిన వారిని ఆధారాలతో సహా గుర్తించేందుకు అన్ని పిహెచ్ సిలలో డ్రగ్ టెస్టింగ్ కిట్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మత్తు పదార్థాలు ఎక్కువగా వినియోగించేందుకు అవకాశం ఉన్న సంస్థలు, ప్రాంతాలను గుర్తించి ప్రతి జిల్లా అధికారికి రెండు, మూడు సంస్థల్లో అవగాహన కల్పించేందుకు అవకాశం కల్పిస్తే బాగుంటుందని సూచించారు. మద్యం షాపులు,బెల్ట్ షాపుల్లో మైనర్లకు మద్యం అమ్మకుండా చూడాలని, కళాశాలలు, పాఠశాలల్లో కౌన్సిలర్ల ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించాలని చెప్పారు. శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, డిఆర్ఓ దశరథ్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, సంబంధిత జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# డిండి ప్రాజెక్టు కింద సాగు చేసిన పంటలను కాపాడండి

---ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు

అక్షరకలం నల్గొండ

డిండి ప్రాజెక్టు ఆయకట్టు కింద సేద్యం చేసిన పంటలను కాపాడాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న డిండి ప్రాజెక్టు కింద సుమారు 25వేల ఎకరాలు సేద్యం చేశారు. ఇందులో ఎక్కువ భాగం వరిపంట వేశారు. ఈ వరిపంట పొట్టదశలో ఉండటంతో ఎక్కువ నీరు కావాల్సి ఉన్నది. డిండి ప్రాజెక్టులో నీరు అడుగంటడంతో ప్రాజెక్టు నుండి సాగుచేసిన పంటలకు నీరు ఇవ్వకపోవడంతో ఎండిపోయే దశకు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లగొండ జిల్లా సాగునీటి పారుదల, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నీటి విడుదల గురించి నివేదించాలని కోరారు. ఈ రైతులను ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన కల్వకుర్తి ఎత్తిపోతల నుండి డిండి ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కూడా డిండి ప్రాజెక్టుకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడారని గుర్తు చేశారు. నీటిని విడుదల చేయకపోతే ఈ ప్రాంత రైతాంగాన్ని సమీకరించి ఉద్యమం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బంజారా అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా కిషన్ బావోజీ



అక్షరకలం దేవరకొండ

బంజారా అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా (నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట) అధ్యక్షుడిగా నేనావత్ కిషన్ బావోజీ నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారు స్థపతి ఎన్. వల్లి నాయగమ్, బంజారా అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జయరాం గురు స్వామిల చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కిషన్ బావోజీ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తానని తెలిపారు. సంఘం ఆశయాలు, సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ సంస్థ గౌరవాన్ని పెంపొందిస్తానన్నారు. ఉమ్మడి జిల్లా పరిధిలోని బంజారా బావోజీలు, సాధుసంతులు, మహారాజులందరినీ ఏకం చేస్తూ సంఘ అభివృద్ధికై కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు జయరాం గురు స్వామికి, ఉమ్మడి జిల్లా బంజారా బావోజీలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 17న తండాల్లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

--కాంగ్రెస్ హామీలు పరిమితం కాకుండా గిరిజనాభివృద్ధిపై దృష్టి పెట్టాలి

--మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్





అక్షరకలం దేవరకొండ:

గిరిజన తండాలు, గూడేలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ హోదా కల్పించి, గిరిజనులకు స్వపరిపాలన అందించిన ఘనత తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎస్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల 17న ప్రతి తండాలో ర్యాలీ నిర్వహించి, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు.గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడమే కాకుండా, 2018లో రాష్ట్రవ్యాప్తంగా 3,146 తండాలు, గూడేలను స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా కేసీఆర్ ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసిందన్నారు. దీనివల్ల 3,146 మంది గిరిజనులు సర్పంచులుగా, 24,682 మంది వార్డు సభ్యులుగా ఎన్నికై ప్రజాస్వామ్య పరిపాలనలో భాగస్వాములయ్యారని గుర్తుచేశారు. తండాలకు సొంత నిధులు, స్థానిక అభివృద్ధిపై నిర్ణయాధికారం లభించడంతో మౌలిక వసతులు మెరుగుపడ్డాయన్నారు. ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధికి చట్టబద్ధత కల్పించి రూ.15,000 కోట్లకు పైగా నిధులు కేటాయించారని, గిరి వికాసం, గురుకులాలు, సిఎం ఎస్టీ ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ వంటి పథకాలతో గిరిజన యువతకు చేయూతనందించారని వివరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. తండా పంచాయతీకి ఏటా రూ.25 లక్షలు, కొత్త గిరిజన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రూ.500 కోట్ల నిధులు, కొత్త ఐటీడీఏలు, విద్యా జ్యోతులు పథకాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీఆర్ఎస్ పార్టీ గిరిజనుల తరపున పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, రామావత్ దాస్రూ నాయక్, టీవీఎన్ రెడ్డి, వేల్పుల వల్లపు రెడ్డి, జార్పుల లోక్య నాయక్, కౌన్సిలర్ రుప్లా నాయక్, రమేష్, మోహన్ కృష్ణ, అభిషేక్, శంకర్ నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకం భావి తండాలో గ్రామసభ.. అభివృద్ధిపై కీలక చర్చ



అక్షర కలం, చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని వెంకం భావి తండా గ్రామ సర్పంచ్ పానుగోతు వసంత బాలునాయక్,కార్యదర్శి,ఉప సర్పంచ్ సర్పంచ్,ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యలు,మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ పానుగోతు వసంత బాలునాయక్ తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని,అందరి భాగస్వామ్యంతో వెంకం భావి తండాను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.గ్రామసభలో గ్రామ ప్రజలు తమ సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని సర్పంచ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు పానుగోతు రవి సుజాత నాయక్,కరంటోతు శివనాయక్,సోనా జాగ్రాం,నాయక్ లాల్ సింగ్ నాయక్, జర్పుల,దేవేందర్,గ్రామ పంచాయతీ సిబ్బంది,మహిళలు,యువత,గ్రామసు ,పాల్గొన్నారు.

## జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ఓరియెంటేషన్ కార్యక్రమం కిట్ల పంపిణీ

అక్షర కలం, చౌటుప్పల్





సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని రైతు వేదికలో మహమ్మదాబాద్,రాచకొండ గ్రామాలకు చెందిన రైతులకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ఎంఎన్ఎఫ్) ఓరియెంటేషన్ కార్యక్రమం కిట్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, ప్రయోజనాలు, పాటించాల్సిన జాగ్రత్తలు,సాగులో అవలంబించాల్సిన మెళకువలు తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన పుస్తకం,క్యాలెండర్,క్యాప్ బ్యాగు తో కూడిన కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంబావి తండా సర్పంచ్ జర్పుల జగన్,మహమ్మదాబాద్ గ్రామ సర్పంచ్ ముత్యాల అంజయ్య,నారాయణపురం ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,భువనగిరి ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏడిఏ)అజీజ్ అలీ ఖాన్,మండల వ్యవసాయ అధికారి పూజ,ఏఈఓ రాజేష్,సైదులు, నవ్య, ఆయా గ్రామాల రైతులు, తదితరు,పాల్గొన్నారు.

# బిఆర్ఏఓయూలో నూతన కోర్సులు

ప్రవేశాలకు ఈ నెల 30 వరకు గడువు

-మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగ, నైపుణ్యాధారిత కోర్సులు

నోడల్ అధికారి డాక్టర్ ధర్మ నాయక్

నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కౌన్సిలర్ల సమావేశం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

విద్యను సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడంతో పాటు విద్యార్థుల్లో స్వయం ఉపాధి, వ్యాపార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నూతన కోర్సులను అందుబాటులోకి తెచ్చిందని విశ్వవిద్యాలయ ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. మంగళవారం నల్లగొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యయన కేంద్రంలో కౌన్సిలర్ల సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

### అడ్మిషన్ల గడువు సెప్టెంబర్ 30...

2026 విద్యా సంవత్సరానికి గాను యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోందని, ఆసక్తి కలిగిన విద్యార్థులు సెప్టెంబర్ 30వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దూరవిద్య విధానంలో విద్యార్థులు తమకు సౌకర్యవంతమైన సమయంలో సొంత వేగంతో చదువుకునే వెసులుబాటు ఉందన్నారు.

### నూతన కోర్సులు..

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు తగినట్లుగా నూతన డిప్లొమా, సర్టిఫికెట్, నైపుణ్యాధారిత కోర్సులను రూపొందిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను సులభతరం చేస్తున్నట్లు వివరించారు.

### -'వి హబ్ ' ద్వారా శిక్షణ..

మహిళ విద్యార్థినులను భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు బిఆర్ఏఓయూ వీ హబ్ సంయుక్తంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాయని వెల్లడించారు. "మీ ఆలోచనను వ్యాపారంగా మార్చండి.. మేము మీకు సహాయం చేస్తాము" అనే నినాదంతో వినూత్న ఆలోచనలు ఉన్న విద్యార్థినులకు మార్గదర్శకత్వం, ఉపాధి నైపుణ్యాల శిక్షణ అందించనున్నట్లు చెప్పారు.

### సంస్థలతో ఒప్పందాలు..

విద్యార్థులకు చదువుతో పాటు నేరుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇప్పటికే టీసీఎస్, ఐకాన్, రామానంద తీర్థ ఇన్స్టిట్యూట్, రాశి, వీ-హబ్ వంటి ప్రముఖ సంస్థలతో విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని పేర్కొన్నారు. ప్రవేశాల్లో ప్రతి ఏడాది ముందుండే నల్లగొండ జిల్లాను ఈసారి కూడా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు కౌన్సిలర్లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. శ్రీనివాసరాజు, రీజినల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ అనిల్ బొజ్జ, కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ భూక్యా వీరన్న, డాక్టర్ సుంకరి రాజారామ్, అధ్యయన కేంద్రాల కౌన్సిలర్లు నరేంద్ర, పద్మ, శంకర్, ఉస్మాన్ పాషా, నగేష్, బద్దం మహేష్, బద్దం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగం మరువలేనిది; సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (అక్షర కలం)**

తెలంగాణ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం తుంగతుర్తి మండలం లోని వెంపటి,అన్నారం గ్రామలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు దాయం రాజారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటైదులు దొగ్గరి ముత్తిలింగం విగ్రహానికి పూలమాలనేసి నివాళు లర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాలనుదేశించి కార్యక్రమాలను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పేదల హక్కుల కోసం,నైజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం,గ్రామీణ భూస్వామ్య దొరల దౌర్జన్యాల అంతం కోసం,జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో దాయం రాజిరెడ్డి పోరాటపటిమా మరువలేనిదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు ముత్తిలింగం చేసిన పోరాట పాత్ర మరువలేనిదని ఈ సందర్భంగా గుర్తు చేశారు 78వ వార్షికోత్సవాలను గ్రామ గ్రామాన జరుపుకోవాలని, ఆనాటి పోరాట యోధులను స్మరించుకోవాలని జిల్లాలలో, గ్రామాలలో ఉన్న అమరవీరుల స్తూపాల వద్ద శ్రద్ధాంజలి ఘటించాలని ఆయన అన్నారు. హైదరాబాద్ రాష్ట్రం ఇండియన్ యూనియన్ లో విలీనం మై సెప్టెంబర్ 17 నాటికి 78 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. భారతదేశానికి బ్రిటీష్ సామ్రాజ్యవాదుల నుండి ఆగస్టు 15,1947లో స్వాతంత్రం లభించిన ఒక సంవత్సరం తర్వాత



హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు నైజాం రాచరిక వ్యవస్థ నిరంకుశ పాల నుండి విముక్తి పొందారు. తెలంగాణ సాయుధ పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థలతోపాటు దేశవ్యాప్తంగా భూసంస్కరణ అజెండాను ముందుకు తెచ్చింది నాలుగున్నర వేల మంది అమరుల త్యాగాల ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పంపిణిని, రక్షిత కౌదారు చట్టం, వ్యభిచారి చేస్తున్న వారికి ఇనాం భూముల చట్టం సాధించిన విజయాలు నాటి నేటి పాలకులు, విస్మరిస్తున్నారు. కావున గత చరిత్రను వీరుల త్యాగాలను వారు ఆశించిన లక్ష్యాలను ఈనాటి తరానికి తెలియజేయడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సెప్టెంబర్ 11 నుండి 16 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దాయం రాజిరెడ్డి మనవరాలు దాయం ఝాన్సీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లెంల యాదగిరి బూర వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ రాష్ట్ర నాయకురాలు నందూరి కర్ణకుమారి,ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారామ్ వెంపటి గ్రామ సర్పంచ్ తప్పెట్ల ఎల్లయ్య జిల్లా అధ్యక్షులు ఎడవల్లి శ్రీకాంత్ సిపిఐ మండల కార్యదర్శి పాల్వాయి పున్నయ్య నారాయణ మల్లేష్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆశాజ్యోతి; మాజీ సీఎం కేసీఆర్...

### మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (అక్షర కలం)**

తెలంగాణ రాష్ట్రం లోని గిరిజనుల ఆశాజ్యోతి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... గిరిజనుల అభ్యున్నతికి చేపట్టిన చారిత్రాత్మక నిర్ణయాలకు గుర్తుగా ఈ నెల 17న తుంగతుర్తి మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ??గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి , గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుండి 10 శాతానికి పెంచడమే కాకుండా, ప్రతి తండాలో మౌలిక సదుపాయాలు తో పాటు డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు తండాలలో మౌలిక వసతులు కల్పించిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ జాతిపిత, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేక నిర్వహించే కార్యక్రమానికి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని ఆయన చెప్పారు. మండలంలోని అన్ని ఎస్టీ గ్రామపంచాయతీల వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించే కార్యక్రమానికి అందరూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకుడు గుండగాని రాములు గౌడ్, రాము నాయక్ ,మాజీ సర్పంచ్ విరోజి నాయక్, యాకు నాయక్, పూర్ణ నాయక్, దశరథ నాయక్ శ్రీను నాయక్ పూలాని నాయక్, నాగమల్లు, దుర్గయ్య, గోపగాని వెంకన్న, తడ కమల రవికుమార్, మధు, మల్లికార్జున్ పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంతో నాణ్యమైన పంటల సాగు

**చిట్యాల : సెప్టెంబర్ 15 ( అక్షర కలం)**

జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్--2026లో భాగంగా గుండ్రంపల్లి రైతు వేదికలో సహజ వ్యవసాయం చేస్తున్న రైతులకు మంగళవారం శిక్షణతో పాటు కిట్లు పంపిణీ చేశారు. ప్రతి కిట్లో సహజ వ్యవసాయ విధానాలను వివరించే బుక్లెట్, క్యాలెండర్, ఐడీ కార్డు, పెన్ను, నోట్బుక్ను అందజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించి సహజ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం ద్వారా నాణ్యమైన, కలుషిత రహిత ఆహారాన్ని ఉత్పత్తి చేయడమే జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గుండ్రంపల్లి గ్రామంలో పలువురు రైతులు సహజ వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని



అభినందించారు. మిషన్ కింద రైతులకు ప్రభుత్వం నుంచి పలు ప్రోత్సాహకాలు అందనున్నాయని తెలిపారు. సహజ పద్ధతుల్లో పండించిన పంటలకు సర్టిఫికేషన్ కల్పించి, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడతామని చెప్పారు. చిట్యాల మండలంలోని ఇతర రైతులు కూడా సహజ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందేందుకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండ్రంపల్లి ఏఈఓ నవీన్రెడ్డి, సహజ వ్యవసాయ రిసోర్స్ పర్సన్లు మంగమ్మ, గోపగొని కవిత, రవితేజ, కోటేశ్వరరావు, బొడిగ సైదులు, గోపగాని లింగస్వామి, ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ, దోర్నాల లింగయ్య, మందుల అనిత, గోపగోని రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**తుంగతుర్తి సెప్టెంబర్ 15 (అక్షర కలం)**

తుంగతుర్తిమండల కేంద్రంలోని జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మహా గొప్పదని జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ గోపగాని రమేష్ గౌడ్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో తాటికొండ సీతయ్య, గుండగాని రాములు గౌడ్ పులుసు వెంకటనారాయణ గోపగాని శ్రీను కోల నరేందర్ దుర్గయ్య నందన్ యాకన్న వెంకన్న వంశీ రాంబాబు నాగరాజు వహీద్ శ్రీనివాస్ గణేష్ వెంకటేష్ నాగమల్లు లతీఫ్ సాయి కృష్ణ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో గణనాథునికి ఎస్పీ దంపతుల పూజలు

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సాయుధ దళ కార్యాలయ ప్రాంగణంలో ప్రతిష్ఠించిన గణనాథునికి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, దంపతులు, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథునికి పుష్పాలు, పండ్లు సమర్పించి, ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ



మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడు గణేశుడు జిల్లా ప్రజలందరికీ, పోలీసు అధికారులు, సిబ్బందికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని, వారు చేపట్టే ప్రతి కార్యం విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీసులు నిరంతరం ప్రజల రక్షణ కోసం అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని, వారి కర్తవ్య నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు, విఘ్నాలు ఎదురుకాకుండా ధైర్యం, శక్తి, మానసిక ప్రశాంతత ప్రసాదించాలని గణనాథుని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శ్రేయస్సు నెలకొనేలా ఆ మహాగణపతి ఆశీస్సులు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు పేర్కొన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, పరస్పర సోదరభావం, ఐక్యతతో శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు. ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ నరేందర్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సదా నాగరాజు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్, ఇన్స్పెక్టర్స్ రామకృష్ణ రెడ్డి, రాము నాయుడు, మహేష్ గౌడ్, నాయిముద్దీన్, సుమన్ కుమార్, ఆర్ఐ లు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస్ రావ్, పోలీస్ అస్సోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్, ఆర్ఎస్ఐ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**



సంగారెడ్డి పట్టణంలోని రామ్ మందిర్ వినాయక మండపం, వివేకానంద యూత్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం, ఐబీ యూత్ కాంగ్రెస్ గణేష్ మండపం, భరత్ సాయి రెడ్డి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు వినాయక నవరాత్రి ఉత్సవాలు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో ఏర్పాటు చేసిన తొలి రోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా తొలుత రామ్ నగర్లోని రామ్ మందిర్ వద్ద కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో జగ్గారెడ్డి స్వయంగా భజన చేస్తూ భక్తులతో కలిసి వీధుల గుండా ఊరేగింపుగా బ్రాహ్మణవాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకువచ్చి రామ్ మందిర్లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రతిష్ఠించారు. అనంతరం వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయి రెడ్డి పర్యవేక్షణలో గంజి మైదాన్లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి తొలి పూజల్లో పాల్గొన్నారు. సంగారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ అధ్యక్షతన చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో కూడా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తూర్పు భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భరత్ సాయి రెడ్డి, ఆయన కాబోయే సతీమణి పాలక్ పటేల్ ఆధ్వర్యంలో తొలి రోజు పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ప్రజలకు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల తెలుగు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ వేడుకల్లో జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు, కాబోయే వధూ వరులు భరత్ సాయి రెడ్డి-పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జోగిపేటలో భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన గణేష్ నవరాత్రులు

### 11 రోజులపాటు భక్తి పరవశంలో మునిగిపోనున్న ప్రజలు

**అక్షర కలం, అందోలు ప్రతినిధి:**

వినాయక చవితి జ్ఞానానికి, విఘ్నాల తొలగింపునకు ప్రతీక. భారతీయుల అతిముఖ్య పండుగలలో ఇది ఒక పండుగగా చెప్పవచ్చు. పార్వతి, పరమేశ్వరుల కుమారుడైన వినాయకుని పుట్టినరోజునే వినాయక చవితిగా జరుపుకుంటారు. ప్రకృతిని గౌరవిస్తూ స్వచ్ఛమైన మట్టితో చేసిన గణపతి విగ్రహాలను పూజించడం మన సంప్రదాయం. స్వాతంత్ర్య సమరయోధుడు



లోకమాన్య బాల గంగాధర్ తిలక్ కాలం నుండి ఈ పండుగను ప్రజలందరూ కలిసి సామూహికంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని ఆయా దేవాలయాలు, గ్రామాల ప్రధాన కూడళ్ల వద్ద, యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక మండపాలను అందంగా ఏర్పాటు చేసుకొని ఆయా మండపాలలో వివిధ రూపాలలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు.



# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

### నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

### గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్,**

వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద



బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
మెదక్ - సంగారెడ్డి - సిద్దిపేట

# గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

**మెదక్, సెప్టెంబర్ 15(అక్షరకలం)**

గర్భిణీ స్త్రీలపై డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చేగుంటలోని పిహెచ్సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యం ఎలా అందుతుంది అని అడిగి తెలుసుకున్నారు. రూములు, మెడికల్ స్టోర్ ను, డాక్టర్ల సమయపాలన హాజరు పుస్తకాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ నెలలు నిండుతున్న గర్భిణీలపై వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హైరిస్కు కేసులను ఎలా పరిష్కరిస్తున్నారని, హైరిస్కు కేసుల విషయంలో జిల్లా ఆస్పత్రి నుంచి ట్యాగ్ చేయాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, ఆసుపత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## భూ భారతి రీ--సర్వే అభ్యంతరాలపై విచారణ.... - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.....



**మెదక్, సెప్టెంబర్ 15(అక్షరకలం)**

భూ భారతి రీ--సర్వే ప్రక్రియలో భాగంగా మెదక్ మండలం పాశాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పరిశీలన నిర్వహించారు. గ్రామంలో రీ--సర్వేకు సంబంధించి రైతులు దాఖలు చేసిన అభ్యంతర పిటిషన్లను పరిశీలించి, వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభ్యంతర పిటిషన్లపై రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత రికార్డులు, భూముల వివరాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించి, అభ్యంతర దరఖాస్తులను నిర్ణీత ప్రక్రియ మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి రీ--సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అంకితం - ఐదేళ్లుగా ఉచిత మట్టి గణపతుల పంపిణీ

సాదుల రాజు సేవాను , ప్రశంసించిన ఎస్ఐ వివేక్



**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్15:**

నంగునూరు మండల కేంద్రంలోని భవాని నగర్ నల్లపోచమ్మ రోడ్ లో సాదుల రాజు గత ఐదు సంవత్సరాలుగా సొంతంగా మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజగోపాల్ పేట ఎస్ఐ వివేక్, ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, సర్పంచ్ బాలపోచయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్ గౌడ్, జైపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, మహేందర్ గౌడ్, రజినీకర్ రెడ్డి, దాసరి రవి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సిద్ధేశ్వర్ గౌడ్, పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

పటాన్చెరు మండలం రుద్రారం సమీపంలోని గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో సోమవారం వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయాన్ని ప్రత్యేక పుష్పాలంకరణతో ముస్తాబు చేసారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో లావణ్య తెలిపారు. వచ్చిన భక్తులకు స్వామి వారి దర్శనం తో పాటు అన్న ప్రసాదాన్ని కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 25 వరకు జరిగే బ్రహ్మోత్సవాలలో సుమారు రెండు లక్షల మంది దర్శించే అవకాశం ఉందని తెలిపారు. స్వామివారు నవరాత్రులలో రోజుకు ఒక ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇవ్వబోతున్నారని తెలిపారు. కావున జిల్లాలోని భక్తులు స్వామివారిని దర్శించి తరించగలరని ఈవో లావణ్య తెలిపారు.



## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాల పై వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి -- బీఎస్పీ

**అక్షర కలంసిద్దిపేటసెప్టెంబర్15:**



ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ యువతకు ట్రాక్టర్లు, కార్లు మరియు ఇతర పెద్ద స్వయం ఉపాధి యూనిట్ల కోసం కొత్త పథకాలను వెంటనే ప్రకటించి, ఆన్లైన్ దరఖాస్తులకు అవకాశం కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో సిద్దిపేట ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయ భార్గవ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ ఇంచార్జీ పంగ బాబు, జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్ మాట్లాడుతూ గతంలో రాజీవ్ యువ వికాస్ తదితర పథకాల ద్వారా ఎస్సీ యువతకు నోటిఫికేషన్ ఆన్లైన్ అప్లికేషన్లు తీసుకున్న వాటి ఊసే లేదు. ప్రస్తుతం పెద్ద యూనిట్ల కోసం కొత్త నోటిఫికేషన్ లేకపోవడంతో అనేక మంది నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ట్రాక్టర్లు, కార్లు, ఇతర వ్యాపార యూనిట్లకు సబ్సిడీతో కూడిన రుణ పథకాలను ప్రకటించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణప్రాంతాలఎస్సీయువతకు ఈ పథకాల ద్వారా ఉపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ ఇంచార్జ్ ముంద్రాతి లింగం, సిద్దిపేట అసెంబ్లీ కొండపలకల సంపత్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## టైలరింగ్ శిక్షణ పొందిన మహిళ సమాఖ్య సభ్యులకు సర్టిఫికెట్లు అందజేసిన సర్పంచ్ ఉమా సాయి గౌడ్

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



కంది మండలం బేగంపేట గ్రామంలో మంగళవారం టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళా సమాఖ్య సభ్యులకు సర్పంచ్ ఉమా సాయి గౌడ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మా సాయి గౌడ్ మాట్లాడుతూ స్వయం సహాయక మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ తో పాటు భవిష్యత్తులో ఇతర రంగాల్లో కూడా నిష్ణాతులను చేసేందుకు తాము కృషి చేస్తామని ఈ 45 రోజుల్లో కుట్టు మిషన్ లో శిక్షణ పొందిన మహిళలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో స్వయంకృషితో ఎదగాలని ఆకాంక్షించారు. అందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది మండల ఏపిఎం శివలక్ష్మి, ఫెన్నర్ సంస్థ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షుడిగా కొమ్ముల శేఖర్ గౌడ్....

- ఏడుపాయల్లో సమావేశం.....
- జిల్లా కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక.....

**కొల్చారం, సెప్టెంబర్ 15(అక్షరకలం)**



తెలంగాణ సాంస్కృతిక సారథుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని మెదక్ జిల్లా సాంస్కృతిక సారథి నూతన కమిటీ నిర్ణయించింది. రాష్ట్ర తెలంగాణ సాంస్కృతిక సారథి పిలుపు, ఆదేశాల మేరకు మంగళవారం మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏడుపాయలలో సాంస్కృతిక సారథుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా సాంస్కృతిక సారథులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి విధులు, సంక్షేమానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. సాంస్కృతిక సారథుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అనంతరం మెదక్ జిల్లా సాంస్కృతిక సారథి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా శివ్వొల్ల కృష్ణ, జిల్లా అధ్యక్షుడిగా కొమ్ముల శేఖర్ గౌడ్, కార్యదర్శిగా నేనావత్ మదన్ సింగ్, కోశాధికారిగా కారంగుల మాధవి, ఉపాధ్యక్షుడిగా ధరవత్ రాజులను ఎన్నుకున్నారు. కొత్తగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సాంస్కృతిక సారథులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సాంస్కృతిక సారథులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషిచేస్తామనితెలిపారు. సాంస్కృతిక సారథులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా స్థాయిలో ఐక్యంగా పనిచేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. జిల్లా కమిటీని ఎన్నుకోవడం పట్ల సాంస్కృతిక సారథులు హర్షం వ్యక్తం చేసి నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో జిల్లాలో సాంస్కృతిక సారథుల కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు నూతన కమిటీ కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

## మాస యాదగిరి కుటుంబన్ని పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ లు దేవులపల్లి యాదగిరి,మీసం మహేందర్ యాదవ్

**అక్షర కలం సిద్దిపేట సెప్టెంబర్ 15:**

ఇటీవల అనారోగ్యం తో మరణించిన నారాయణరావ్ పేట గ్రామ మాజీ సర్పంచ్ మాస యాదగిరి కుటుంబాన్ని నంగునూర్, చిన్నకోడూరు ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ లు నారాయణ రావ్ పేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పరామర్శించరు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంత రావ్ ఫోన్ ద్వారా బాధిత కుటుంబానికి పరామర్శిస్తూ మనో ధైర్యాన్ని కల్పిస్తూ తొందరలోనే వారి కుటుంబాన్ని కలిసి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవగుణం గల యాదగిరి లాంటి వ్యక్తులు ఈ రోజులలో చాలా అరుదు గా ఉంటారు. అనునిత్యం గ్రామ అభివృద్ధి కోరుకునే నాయకున్ని గ్రామం కొలిపోవడం నిజంగా దురదృష్టకరం అని అన్నారు. సహాయం చేయడమే తప్ప



తిరిగి ఎలాంటి సహాయం ఆశించని ఆ వ్యక్తి కుటుంబనికి, గ్రామం మొత్తం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిట్ల శ్రీనివాస్, గుండుకాడి నరేష్, బిట్ల కైలాష్, బ్యాగారి పర్శయ్య, బింగి బాల్రాజు, నవీన్,దాసరి ఎల్లయ్య,యాదవ రెడ్డి, కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, గంగుల రవి,భాస్వరాజు రాములు, పంగ రాజశేఖరరెడ్డి, మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మంజీరా వాగులో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి.....

- గాలింపు చర్యల్లో మృతదేహం లభ్యం.....

**కొల్చారం, సెప్టెంబర్ 15(అక్షర కలం)**

మంజీరా నది వాగులో చేపలు పట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన కొల్చారం మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. కోనాపూర్ గ్రామానికి చెందిన చాకలి బిక్షపతి (40), తండ్రి కిష్టయ్య, వ్యవసాయ పనులతో పాటు చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 13న సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో బిక్షపతి చేపలు పట్టేందుకు కోనాపూర్ గ్రామ శివారులోని మంజీరా నది వాగు వద్దకు వెళ్లాడు. చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఈ విషయం కుటుంబ సభ్యులు, స్థానికుల ద్వారా మెదక్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సోమవారం ఉదయం సుమారు 8.30 గంటల నుంచి మంజీరా వాగులో గాలింపు చర్యలు చేపట్టారు. సుమారు సాయంత్రం 4.50 గంటల సమయంలో బిక్షపతి మృతదేహం గాలింపు చర్యల్లో లభ్యమైంది. మృతదేహాన్ని



నీటి నుంచి బయటకు తీసుకువచ్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. చేపలు పడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు మంజీరా వాగులో మునిగిపోవడం వల్లే బిక్షపతి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి భార్య చాకలి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ పి. శ్రీ మోహియుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద ఘటనతో కోనాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. మృతుడి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటన నేపథ్యంలో నదులు, వాగుల్లో చేపల వేటకు వెళ్లే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955

అక్షరకలం
తెలుగు దినపత్రిక
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ సవరణ..

## ఇయర్ రింగ్ కార్యక్రమాలను స్వయంగా తనిఖీ చేసిన కలెక్టర్ స్నేహ శబరిష్

**అక్షర కలం/ మహబూబాబాద్ :**





మహబూబాబాద్ మండలం, పట్టణంలో అమనగల్, బలరాం తండా, 16వ వార్డు, గుమ్మడూరు లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ సవరణ కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే అందించిన నోటీసులు, స్వీకరించిన ఓటరులకు నిర్వహిస్తున్న హియరింగ్ కార్యక్రమాలను స్వయంగా తనిఖీ చేసి బూతు లెవల్ అధికారులకు తగు సూచనలు సలహాలు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సంఘం కమిషన్ సూచించిన నిబంధనలు, షెడ్యూల్, సూచనల ప్రకారం పకడ్బందీగా జిల్లాలో నీ గ్రామపంచాయతీ, వార్డులు, మున్సిపల్ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో బూతు లెవల్ అధికారులు, సూపర్వైజర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది ఓటరు మ్యాపింగ్, కానీ వారికి సమస్యలు ఉన్నవారికి నోటీసులు అందించి సంబంధిత (11) రకాల గుర్తింపు కార్డులతో వారికి కేటాయించిన తేదీలలో హాజరై ఓటరు జాబితాలో తమ పేరు నిర్ధారణ చేసుకోవడం తమ బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో సైతం ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం జరిగిందని ఇంకా ఎవరైనా మ్యాపింగ్ చేసుకొని వారు ఉంటే స్వచ్ఛందంగా వచ్చి తక్షణమే మ్యాపింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తద్వారా పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయడం కోసం ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, డబుల్ ఓటింగ్, చనిపోయిన వారు, షిఫ్ట్ అయినవారు, మార్పులు, చేర్పులు, కొత్తగా ఓటరు నమోదు, తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంకా సమయం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమకు అందిన నోటీసుల ద్వారా తెలియపరచిన సమాచారాన్ని తీసుకొని సంబంధిత పోలింగ్ కేంద్రాలకు వెల్లి తమ ఓటును భద్రపరచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజేశ్వర్, తదితరులు ఉన్నారు.

## 11 ఏళ్లలో ఏం సాధించారు.శ్వేతపత్రం విడుదల చేయాలి. టీబీజీకేఎస్‌కు ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య సవాల్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి :-**

ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో మంగళవారం ఉదయం సింగరేణి వైద్యశాల వద్ద ఫిట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ 11 ఏళ్ల పాటు గుర్తింపు సంఘంగా కొనసాగిన టీబీజీకేఎస్ కార్మికుల కోసం సాధించిన విజయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలోనే కార్మికుల సమస్యల పరిష్కారానికి అనేక



పోరాటాలు నిర్వహించి, పలు డిమాండ్లపై యాజమాన్యంతో ఒప్పందాలు సాధించిందన్నారు.మారుపేర్ల సమస్య, కార్మికుల ఇన్‌కమ్ ట్యాక్స్ భారం వంటి అంశాలను పరిష్కరిస్తామని గతంలో హామీలు ఇచ్చింది టీబీజీకేఎస్ నాయకత్వమేనని గుర్తుచేశారు. 11 ఏళ్ల పాటు గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ ఆ హామీలను ఎందుకు అమలు చేయలేకపోయారో కార్మికులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో డిస్మిస్ అయిన కార్మికుల సమస్యలపై పోరాటం చేయలేదని, కొత్త గనులు, ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టుల సాధనలోనూ విఫలమయ్యారని విమర్శించారు. 2018--2022 మధ్య ఒక్క స్ట్రక్చర్ కమిటీ సమావేశం కూడా నిర్వహించలేని వారు ఇప్పుడు అదే సమావేశాలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లలో ఐదు స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు నిర్వహించి కార్మిక సమస్యలపై చర్చలు జరిపిందని తెలిపారు.కోల్ ఇండియాలో 2012 నుంచే అమల్లో ఉన్న పెర్క్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్‌ను యాజమాన్యం భరించే విధానాన్ని సింగరేణిలో అమలు చేయించడంలో టీబీజీకేఎస్ విఫలమైందన్నారు.ఏఐటీయూసీ పోరాటంతో ఈ అంశంపై యాజమాన్యంతో ఒప్పందం సాధించి కార్మికులకు ఆర్థిక ఊరట కల్పించే దిశగా ముందడుగు వేసిందని పేర్కొన్నారు.2016లో జరిగిన జూనియర్ అసిస్టెంట్ ఎక్స్‌టర్నల్ పరీక్ష పేపర్ అమ్ముకున్నది మీరు కాదా? దానిపై కూడా కార్మికులకు సమాధానం చెప్పాలి కదా, అని వారు ప్రశ్నించారు. 11 ఏళ్లలో ఒక్క సమ్మె నోటీసు ఇవ్వకుండా, యాజమాన్యానికి వ్యతిరేకంగా కనీసం ఒక్క ధర్నా కూడా నిర్వహించని వారు ఇప్పుడు కార్మిక హక్కుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.ఆర్ఎల్‌సీ సమక్షంలో 24 డిమాండ్లపై జరిగిన చర్చలు, సాధించిన పురోగతి, ఏఐటీయూసీ నిర్వహించిన పోరాటాలు,పరిష్కరించిన కార్మిక సమస్యల వివరాలను కరపత్రాల ద్వారా ప్రతి కార్మికుడి ముందుకు తీసుకెళ్లామని వారు స్పష్టం చేశారు. "11 ఏళ్లలో మీరు ఏం సాధించారో చెప్పండి.. రెండేళ్లలో ఏఐటీయూసీ ఏం సాధించిందో మేము కార్మికుల ముందుంచుతాం" అని వారు సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, సివిల్ ఫిట్ కార్యదర్శి వి జయరాజు, హస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి... కలెక్టర్ అంకిత్,

**అక్షర కలం / భద్రాచలం**

దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా,వారిసంఖ్య,భూవివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్‌ఐను ప్రశ్నించారు. అయితే ఆర్‌ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్‌ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను



అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు . ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్‌ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల అభ్యున్నతికి తొలి సీఎం కేసీఆర్ కృషి ఎనలేనిది----- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్.

**అక్షర కలం ఇల్లందు ప్రతినిధి:-**

గిరిజనుల అభ్యున్నతికి తొలి తెలంగాణ రాష్ట్ర సీఎం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గిరిజనుల అభ్యున్నతే ధ్యేయంగా గిరిజనుల సంక్షేమం కోసం వారికి సంక్షేమ ఫలాలను అందించడం కోసం గిరిజన రిజర్వేషన్ శాతాన్ని ఆరు నుండి పది శాతానికి పెంచిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్కు కృతజ్ఞతలు తెలిపే విధంగా బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ఎస్టి నాయకత్వం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా మంగళవారం ఇల్లందు మాజీ శాసనసభ్యులుడ నియోజక వర్గ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లామాజీ జడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు, బి ఆర్ ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండిగాల రాజేందర్ సోమవారం ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయం లో బి ఆర్ ఎస్ పార్టీ ఎస్ టి ముఖ్య నాయకుల సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ శాతం 6 నుండి పదికి పెంచిన ఘనత తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారిదేనని గుర్తు చేశారు.50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచకూడదని నిబంధన ఉన్నప్పటికీ గిరిజన జనాభాకు అనుకూలంగా కేసీఆర్ ధైర్యంతో రిజర్వేషన్ను 10 శాతానికి పెంచాలని ఆనాటి ప్రభుత్వానికి నివేదిక పంపి, ఆమోదం రాకపోయినా అమలు చేశారని అది కేసీఆర్ కు గిరిజనుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. రిజర్వేషన్ల పెంపు వల్ల విద్యా రంగంలో ఎన్నో ప్రయోజనాలు పొందుతున్నారని అంతేకాకుండా




3,146 తండాలను కూడా గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి స్థానిక సంస్థల్లో కూడా రిజర్వేషన్లు కల్పించడంతోపాటు గురుకులాలను ఏర్పాటు చేసి సేవాలాల్ జయంతిని కూడా అధికారికంగా నిర్వహించింది కేవలం కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేసుకున్నారు. గిరిజనుల పట్ల కేసీఆర్ చూపిన దార్శనికతకు కృతజ్ఞతగా ఈనెల సెప్టెంబర్ 17వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవం తో పాటుగా ప్రతి తండా,ప్రతి గూడెంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. పోడు భూముల పట్టాల పంపిణీ గిరిజనుల చిరకాల కోరిక గా ఉన్నప్పటికీ పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన పోడు రైతన్నలకు భూమిపై హక్కు పట్టాలను అందించడం జరిగిందని గుర్తు చేసారు. నేటిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను అనేక రకాలుగా హింసకు గురిచేస్తుందని ఉదాహరణకు లగచర్లలో గిరిజనుల భూములను గుంజుకొని గిరిజన మహిళల పట్ల ప్రవర్తించిన తీరు రాష్ట్ర ప్రజానీకం అందరు గమనించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, లకావత్ దేవిలాల్ నాయక్, పి ఏ సి ఎస్ గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయంలో జాబ్ మేళా



**అక్షర కలం/ మహబూబాబాద్,**

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో వి వి సి గ్రూప్ (హైదరాబాద్) మరియు ఫ్లిప్ కార్ట్ కంపెనీ (మహబూబాబాద్) లో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించుటకు తేది: 17.09.2026 న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.లి వి వి సి గ్రూప్, హైదరాబాద్ లోలి ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్, ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, ఆటోమోటివ్ షో రూమ్ హోస్ట్, ఫ్లిప్ కార్ట్ మహబూబాబాద్ కంపెనీ లో డెలివరీ బాయ్స్ గా పనిచేయుటకు అభ్యర్థులు ఎస్.ఎస్.సి, ఐ.టి.ఐ, డిప్లమా, డిగ్రీ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హత, ఆసక్తి కలిగిన పురుష అభ్యర్థులు తమ విద్యా అర్హతల సర్టిఫికెట్లు మరియు రెజ్యూమ్‌తో హాజరుకావాలని తేది.17.09.2026 న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జిల్లా ఎంప్లాయ్‌మెంట్ కార్యాలయం, రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ నందు హాజరు కావాల్సిందిగా అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు.

**ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,**

**అక్షర కలం / భద్రాచలం**



భద్రాచలం పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద వినాయక చవితి సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక స్వామి వారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని పూజా కార్యక్రమంలో కూర్చోబెట్టి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో భద్రాచలం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఇంత అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. అనంతరం కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి మారుపేరు ఆ కమ్యూనిస్టు నేత "టి. వి.ఆర్ చంద్రం"

**సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత "పి సోమయ్యకు"**

**--విడుదల చేసిన " బుక్ లెట్" అందజేస్తున్న దృశ్యం..**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూనవరం కు చెందిన కమ్యూనిస్టు నేత టి. వి. ఆర్. చంద్రం ఏ స్థాయిలో ఉన్న నిజాయితీగా, నిప్పులా, మెలిగాడు, కమ్యూనిస్టు పార్టీ కూనవరం గ్రామ శాఖ కార్యదర్శి నుండి వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత అధ్యక్షుల వరకు పలు బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాడు కమ్యూనిస్టు పార్టీ విభజన అనంతరం సిపిఎం వైపు నిలబడి భద్రాచలం డివిజన్, ఎమర్జెన్సీ టైంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఎం కార్యదర్శిగా ఎన్నికై నీతి నిజాయితీగా పని చేశారు, ఆయన ప్రస్థానంలో ఎన్నో ఉన్నత విలువలు నెలకొల్పారు ఎక్కడ చిన్న అవినీతి మరక, కూడా జరగకుండా జాగ్రత్త పడ్డాడు తనతో ఉన్న కార్యకర్తలను కూడా విలువలు పాటించేలా చూశారు. గిరిజన సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశారు ఎన్నో నిర్బంధాలు కేసులు ప్రజల కోసం జైలుకెళ్ళిన చరిత్ర ఆయనది ఆటుపోటులు ఎదురైన కూడా లెక్కచేయకుండా పోరాటమే మార్గం అంటూ ముందుకు నడిచారు ఇలాంటి మచ్చలేని నాయకుడికి విప్లవ వందనాలు తెలియజేస్తూ సిపిఎం రాష్ట్ర సీనియర్ నేత పి. సోమయ్యకు సిపిఐ నాయకులు సింగు నరసింహారావు బుధవారం థంసలాపురం కాలనీ కి వెల్లి కామ్రేడ్ టి. వి. ఆర్. చంద్రం బుక్ లెట్, ఆయనకు అందజేశారు. సెప్టెంబర్ 10న, వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్ట్ నేతలు భద్రాచలంలో ఘనంగా నివాళులర్పించారు



అక్షర కలం
తెలుగు దినపత్రిక
శ్రీ జోగులాంబా అమ్మవారి
మహబూబ్‌నగర్ - వనపర్తి - నారాయణపేట
నాగర్ కర్నూల్, జోగులాంబ గద్వాల

# సఖి సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,15)

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న సఖి (వన్ స్టాప్) సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సఖి సెంటర్‌లోని షెల్టర్ గది, కౌన్సిలింగ్ గది, మీటింగ్ హాల్‌తో పాటు పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి (డీ డబ్ల్యు ఓ) రాజేందర్ గౌడ్‌తో కలిసి సఖి సెంటర్ సిబ్బందితో మాట్లాడి కేంద్రం నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌లోని హాజరు రిజిస్టర్, వివిధ రికార్డులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు సఖి సెంటర్ ద్వారా ఎంతమంది బాధితులకు సేవలు అందించారనే వివరాలతో పాటు, గత నెల రోజులుగా ఎంతమంది బాధితులు సెంటర్‌ను ఆశ్రయించారనే సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సెంటర్‌కు ఎక్కువగా ఎలాంటి కేసులు వస్తున్నాయని, బాల్య వివాహాలకు సంబంధించిన కేసులు ఎన్ని నమోదయ్యాయని కలెక్టర్ ప్రశ్నించగా, వివాహాల సీజన్‌లో బాల్య వివాహాలకు సంబంధించిన కేసులు ఎక్కువగా వస్తుంటాయని సెంటర్



బాధ్యురాలు క్రాంతిరేఖ వివరించారు. సఖి సెంటర్‌లో నమోదైన గృహ హింస, లైంగిక దాడులు, వరకట్న వేధింపులు, పోక్సో, అదృశ్యం, అపహరణ, మోసం, ప్రేమ వివాహాలు, ఆశ్రయం కల్పించిన కేసులు, కౌన్సిలింగ్, వైద్య సేవలు, ప్రస్తుతం విచారణలో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బాధితులకు సఖి సెంటర్‌లోనే భోజనం అందించేలా కిచెన్ గదిని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే సెంటర్ పై అంతస్తులో నిర్వహిస్తున్న షీ టీం విభాగాన్ని ఇతర అనువైన ప్రదేశానికి తరలించే అంశంపై డీ డబ్ల్యు ఓ తో చర్చించారు. కోస్గి ప్రాంతం నుంచి వచ్చే బాధితులకు నారాయణపేట కంటే మహబూబ్‌నగర్‌కు చేరుకోవడం సులభంగా ఉంటుందని పేర్కొన్న కలెక్టర్, మహబూబ్‌నగర్ సఖి సెంటర్ నిర్వాహకులతో మాట్లాడి కోస్గి ప్రాంతానికి చెందిన బాధితులకు అక్కడే అవసరమైన ఆశ్రయం, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డీ డబ్ల్యు ఓ కు సూచించారు. అలాగే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ( సి డబ్ల్యూ సి)కి సంబంధించిన కేసుల సంఖ్య, గత రెండు నెలల్లో నమోదైన కేసుల పూర్తి వివరాలను తనకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సఖి సెంటర్‌లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డీ డబ్ల్యు ఓ రాజేందర్ గౌడ్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బాధితులకు అవసరమైన సేవలు సత్వరమే అందేలా సఖి సెంటర్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె సూచించారు.

## 7 సన్న వరి రకాలకు రూ.500 బోనస్ -- రైతులు వెంటనే నమోదు చేసుకోవాలి

(అక్షర కలం, నారాయణపేట, సెప్టెంబర్,15)



తెలంగాణ ప్రభుత్వం ఈ వానాకాలంలో ఏడు గుర్తింపు పొందిన సన్న వరి రకాలకు క్వింటాలుకు ఐదు వందల రూపాయల బోనస్ ఇవ్వనుంది. ఈ బోనస్ పొందాలంటే రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన షాపుల (డీలర్ల) వద్దనే ఆన్‌లైన్ నమోదు తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. బోనస్ వర్తించే వరి రకాలు: బీపీటీ--5204, ఆర్ఎన్ఆర్--15048, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం--1638, డబ్ల్యూ.జీ.ఎల్--44, కేఎన్ఎం--7715. నమోదుకు అవసరమైన పత్రాలు: విత్తనాల రసీదు, భూమి పట్టాదారు పాసుపుస్తక నకలు, ఆధార్ గుర్తింపు పత్రం నకలు. తమ సొంత పొలంలోనే ఉత్పత్తి చేసుకున్న విత్తనాలు వాడిన రైతులు, ఇతర రైతుల నుంచి లేదా పరిశోధన స్థానాల నుంచి విత్తనాలు తీసుకుని సాగు చేసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద నమోదు చేయించుకోవాలి. నమోదుకు ఆఖరి తేదీ: 17 సెప్టెంబర్ 2026. ఈ గడువులోపు నమోదు పూర్తి చేసుకోని రైతులకు బోనస్ వర్తించదు కాబట్టి ఆలస్యం చేయకుండా వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని మరికల్ మండల వ్యవసాయ అధికారి కోరారు.

## దత్తత్రయ రూపంలో కొలువుతీరిన గణనాథుడు



అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :

నాగర్ కర్నూల్ పట్టణంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో మైల్ స్టోన్ యూత్ ఆధ్యర్యంలో ప్రతిష్టించిన గణపయ్య దత్తత్రయ రూపంలో భక్తులకు దర్శనమిస్తునాడు గత 27 సంవత్సరాలుగా యూత్ సభ్యులు గణేష్ ఉత్సవాని ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు.మైల్ స్టోన్ యువక సభ్యులు కాలనీ వాసులు కలిసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.9 రోజుల పాటు అత్యంత వైభవంగా జరిగే వినాయక ఉత్సవాల కాలనీలో ఉత్సాహ భరిత వాతావరణ చేసుకుచ్చుతుందని కాలనీ పెద్దలు తెలిపారు. 27 సంవత్సరాలుగా యూత్ సభ్యుల మరియు కాలనీ వాసులు సహకారం తో వినాయక ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందని మైల్ స్టోన్ యూత్ ప్రెసిడెంట్ గోర్ల నరేష్ తెలిపారు.సినియర్ యూత్ సభ్యులు రాగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి ఆడంబరాలకు పోకుండా మేము ఎలాగైతే ఉత్సవాలను నిర్వహించామో ఇప్పటికీ యువకులు తూచ తప్పకుండా గణేష్ వేడుకలు జరుపుకుంటు నందుకు సంతోషంగా ఉందని అన్నారు కాలనీలో చిన్నలను పెద్దలను ఐక్యంగా ఒక తాటి పైకి తీసుకురావడం ఆనందగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు డాక్టర్ మణి ప్రకాష్, ఏపూరు రవి కుమార్,తిరుపతి గారి సూర్య ప్రకాష్ రెడ్డి,గూట సాయి కిరణ్, ,బండ పవన్ కుమార్, కొత్త తేజవర్ధన్ రెడ్డిపట్నం శివ , మిరుదొడ్డి కార్తీక్, ఆవుల వంశీ,పిట్టెల మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుతల దాడిలో రెండు ఆవులు మృతి

ఏడాది నుంచి ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని అటవీశాఖ.. రైతుల్లో తీవ్ర ఆందోళన

గండీడ్, సెప్టెంబరు 15. అక్షర కలం:

గండీడ్ మండలంలో చిరుతల సంచారం రోజురోజుకూ పెరుగుతుండటంతో రైతులు, పశు పోషకులు భయాందోళనకు గురవుతున్నారు. పెద్దవార్వాల్ గ్రామ పరిధిలో సోమవారం రాత్రి చిరుతల దాడిలో రెండు ఆవులు మృతి చెందడం కలకలం రేపింది. గ్రామానికి చెందిన శివ్వని బాలయ్యకు చెందిన రెండు ఆవులపై చిరుతలు దాడి చేయడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి.

బాలయ్య ఎప్పటిలాగే సోమవారం సాయంత్రం తన పశువులను పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లారు. రాత్రి సుమారు ఎనిమిదిన్నర గంటల సమయంలో పశువులు పెద్దగా అరుస్తుండటాన్ని గమనించిన సాలార్‌నగర్ గ్రామస్తులు బాలయ్యకు సమాచారం అందించారు. దీంతో బాలయ్యతో పాటు పలువురు రైతులు హుటాహుటిన పొలం వద్దకు వెళ్లారు. అయితే రాత్రి సుమారు పది గంటల సమయంలో అక్కడికి చేరుకునే సరికి రెండు ఆవులు మృతి చెంది కనిపించాయి. చిరుతలే దాడి చేసి ఆవులను చంపినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఏడాది నుంచి ఇదే పరిస్థితి..

పెద్దవార్వాల్ పరిసర ప్రాంతాల్లో చిరుతల సంచారం కొత్తేమీ కాదని గ్రామస్తులు చెబుతున్నారు. గతంలోనూ పశువులపై చిరుతలు సుమారు 10 నుంచి 15 సార్లు దాడి చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. చిరుతల సంచారం, పశువులపై జరుగుతున్న దాడులపై గత ఏడాది కాలంగా అటవీశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.



రైతుల్లో భయాందోళన..

చిరుతల దాడులతో మండలంలోని పలు గ్రామాల రైతులు పొలాలకు వెళ్లాలన్నా భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలుచోట్ల మూగజీవాలు చిరుతల బారిన పడి మృత్యువాత పడ్డాయని రైతులు పేర్కొన్నారు. పశువులే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ఒక్కో పశువు మృతి చెందడం తీవ్ర ఆర్థిక నష్టాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇకనైనా అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. చిరుతల సంచారాన్ని గుర్తించి వాటి కదలికలను పర్యవేక్షించడంతో పాటు రైతులు, పశువులకు రక్షణ కల్పించేలా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

రూ.65 వేల నష్టం.. ఆదుకోవాలని వేడుకోలు

చిరుతల దాడిలో మృతి చెందిన రెండు ఆవుల విలువ సుమారు రూ.65 వేల వరకు ఉంటుందని బాధితుడు బాలయ్య తెలిపారు. పశువులనే జీవనాధారంగా చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్న తనకు ఈ ఘటన తీవ్ర నష్టాన్ని కలిగించిందని వాపోయారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## నాగర్ కర్నూల్ జిల్లా లట్టుపల్లిలో లైసెన్స్ లేని కల్లు డిపోపై దాడి.. 1000 లీటర్ల కల్లు ధ్వంసం



అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి:

నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం లట్టుపల్లి గ్రామ శివారులో లైసెన్స్ లేని కల్లు డిపోపై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు.అక్రమంగా కల్లు రవాణా చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి. శ్రీనివాస్ ఆదేశాలతో, ఏఎస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాడులు చేశారు. 1000 లీటర్ల కల్లును ధ్వంసం చేసి, రవాణాకు ఉపయోగిస్తున్న బైక్ ను సీజ్ చేశారు. కల్లులో కలిపే 4.5 కిలోల ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో ా1 అంకిల రామలింగంను అరెస్ట్ చేయగా, మరో వ్యక్తి రాజు గౌడ్ పరారీలో ఉన్నాడు.ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్, కానిస్టేబుల్ రియాజ్, శివ ప్రసాద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కోతలపై బీఆర్ఎస్ భగ్గుమంది

రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి:

మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి

గండీడ్, సెప్టెంబరు 15. అక్షర కలం:

వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గండీడ్ మండలం సల్కర్‌పేట్ విద్యుత్ ఉపకేంద్రం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. తరచూ విద్యుత్ కోతలు విధించడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పరిగి మాజీ శాసనసభ్యుడు కొప్పుల మహేష్‌రెడ్డి పాల్గొని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు.



ప్రస్తుతం వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ కోతలు విధించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా పంటలకు సకాలంలో నీరు అందక దిగుబడులపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్‌కు ఓటేసి కరెంటు కష్టాలు కొనితెచ్చుకున్నాం' అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. వ్యవసాయానికి అత్యవసరమైన సమయంలో కూడా నిరంతర విద్యుత్ సరఫరా చేయలేకపోతోందని విమర్శించారు. విద్యుత్ కోతలతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాలనలో సమన్వయ లోపం, ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే విద్యుత్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. వ్యవసాయానికి పగటిపూట నిరంతర విద్యుత్ అందించాలని, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ దొంగల సుజాత, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గోపాల్, రాజేశ్వర్, మాజీ సర్పంచ్ గీత, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

ప్రభుత్వం కొత్తగా చేయూత పెన్షన్లను ఇచ్చేందుకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను తీసుకుంటున్నందున వాటిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యటించి పరిశీలించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి పెన్షన్లు, ఎస్ఐఆర్, తదితర అంశాలపై అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. పెన్షన్లకు దరఖాస్తు చేసుకునే భవిత కేంద్రాల్లోని వికలాంగులైన చిన్న పిల్లలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతర వర్గాల వారు కూడా పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడంతో అర్హులైన వారిని పారదర్శకంగా ఎంపిక చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఆయా మండలాల వారీగా దరఖాస్తుదారుల వివరాలను నోటీసు బోర్డులో ప్రకటించాలన్నారు. వీటిపై ఎవరి నుండైనా ఏమైనా అభ్యంతరాలు వస్తే మరోసారి క్షుణ్ణంగా పరిశీలించి నివేదించాలన్నారు. అర్హులైన వారందరికీ సదరం సర్టిఫికెట్స్ నిబంధనల ప్రకారం మంజూరు చేయాలన్నారు. ఓటరు



జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ ఇంకొంత చేయాల్సి ఉన్నందున బిఎల్ఓ లు నిబద్ధతతో పని చేయాలన్నారు. సంబంధిత సిబ్బంది హియరింగ్ కు రాని ఓటర్ల ఇంటికి స్వయంగా వెళ్లి అవసరమైన డాక్యుమెంట్స్ సేకరించాలని ఆదేశించారు. ఏ, బి, సి కేటగిరీల వారీగా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డులలో అవసరమైన పత్రాలను సేకరించి యాప్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఏఈఆర్ఓలు, అదనపు ఏఈఆర్వోలు నిరంతరం క్షేత్రస్థాయిలో సంబంధిత సూపర్వైజర్లు, బిఎల్ఓ ల పనితీరుపై పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఆయా గ్రామ పంచాయతీలలో చేసిన పనుల బిల్లులను పరిశీలించి జిల్లా పంచాయతీ కార్యాలయంకు వివరాలను పంపించాలన్నారు. జలసిరి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున పంట పొలాల్లో నీటి కుంటలు, కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, బోర్ వెల్స్ రీచార్జెస్ పనులను చేపట్టాలన్నారు. వివిధ టాయిలెట్స్ నిర్మాణాలకు కూడా శాంక్షన్ చేయించుకొని పనులు చేపట్టాల్సి ఉండగా కొంతమంది అధికారులు నిర్లిప్తంగా ఉండడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనెల 17న ప్రజా పాలన దినోత్సవంను అన్ని కార్యాలయాల్లో నిర్వహించాలని, వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. సాదా బైనమా, భూభారతి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, రీసర్వే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో పోస్టుల భర్తీకి 16న రాత పరీక్ష.

జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి

గద్వాల జిల్లా ఆసుపత్రి, మెడికల్ కళాశాలలో వివిధ పోస్టులకై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను ఔట్సోర్సింగ్ విధానంలో మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేసేందుకు ఈనెల 16న రాత పరీక్ష నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని గంజిపేటలో ఉన్న శ్రీ సత్య సాయి డిగ్రీ పీజీ కళాశాలలో ల్యాబ్ అటెండెంట్, రికార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు బుధవారం మధ్యాహ్నము ఒంటి గంట నుంచి ఒకటిన్నర గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఆఫీస్ సబార్డినేట్, రేడియో గ్రాఫర్ టెక్నీషియన్ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, థియేటర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి మధ్యాహ్నం మూడు గంటల నుంచి మూడున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. అనస్థీషియా టెక్నీషియన్, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సాయంత్రం ఐదు గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు తమ పరీక్ష సమయానికి గంట ముందుగానే కేంద్రంలో రిపోర్టు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తమ వెంట దరఖాస్తు రసీదుపై పాస్పోర్ట్ సైజు ఫోటో అతికించుకొని రావాలని, ఆధార్ కార్డును కూడా తీసుకురావాల్సిందిగా పేర్కొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

### షేర్ ద విజన్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, క్రీడా సామాగ్రి అందజేత

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆకాంక్షించారు. మండలంలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు షేర్ ద విజన్ - ఖమ్మం సంస్థ ప్రతినిధి పి నారాయణ అందజేసిన వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు, క్రీడా సామాగ్రి లతో కూడిన కిట్లను మంగళవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళి కృష్ణ, కౌన్సిలర్లు, షేర్ ద విజన్ సంస్థ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డిఎంఎఫ్టి నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రమైన త్రాగునీటి కొరకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, కాస్మెటిక్ ఛార్జీలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని



తెలిపారు. మెస్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. చెన్నూరు మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెన్నూరు లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకంతో విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూనిఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్ కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవానికి తరలిరావాలని పిలుపు

**మేడ్చల్, సెప్టెంబర్ 15 (అక్షరకలం):**

హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలో మంగళవారం మహిళా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ స్కూటీ ర్యాలీ నిర్వహించారు. చార్మినార్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అసెంబ్లీ సమీపంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగింది. స్కూటీలపై పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మేడ్చల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజ హరినాథ్, ఎల్లంపేట మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మహిళా నాయకులు అనిత, సంధ్య, సుజాత, లావణ్య, సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో



నిర్వహించనున్న హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.




## దేశానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారం

**సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు**



**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**

దేశానికి, ముఖ్యంగా నీటిపారుదల, ఇంజనీరింగ్ రంగానికి మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవలు అపారమైనవని సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. పట్టణంలోని ఇల్లందు క్లబ్ లో మంగళవారం భారత రత్న, సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి (ఇంజనీర్స్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిఎం రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, ముందుగా ఇతర అధికారులు, ఇంజనీర్లతో కలిసి విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, విశ్వేశ్వరయ్య కనబరిచిన క్రమశిక్షణ, నిబద్ధత, పనిరాక్షసత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని తెలిపారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకమైనదని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సురక్షితంగా సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఇంజనీర్లను, అధికారులను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం, ఏజిఎం, బాలాజీ భగవతి జ, ఏరియాలోని ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు, ఏజిఎం లు, డీజిఎం లు, మేనేజర్లు, ఏరియాలోని ఇంజనీర్లు, డివైపిఎం లు, సీనియర్ పిఓ లు పాల్గొన్నారు.

## కేకే 5 గనిలో ప్రమాదం, ఎస్డిఎల్ ఆపరేటర్ కు గాయాలు

**కార్మికుడుని పరామర్శించిన సిఐటియు నాయకుడు వెంకటస్వామి**

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**

సింగరేణి ఏరియాలోని కేకే-5 గనిలో సోమవారం రాత్రి షిఫ్ట్ లో ఎస్డిఎల్ ఆపరేటర్ కస్తూరి శంకర్ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. ఎస్డిఎల్ యంత్రంతో బొగ్గు తీసే క్రమంలో అకస్మాత్తుగా టాప్ పడడం వల్ల ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన కార్మికుడిని హుటాహుటిన రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి, వైద్య చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కొరకు కార్పొరేట్ ఆసుపత్రికి రిఫరల్ చేశారు. కాగా గాయపడిన కార్మికుడిని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి ఏరియా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ, గనులలో రాత్రి బదిలీలలో కార్మికుల హాజరు శాతం తక్కువగా ఉన్నా కానీ ఉత్పత్తే ధ్యేయంగా యాజమాన్యం అన్ని మిషన్లు నడుపుతూ పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కేకే-5 గని డీపిల్లరింగ్ జరుగుతున్నందున పూర్తిగా పైకి వచ్చే క్రమంలో పిల్లర్ల పైన ఒత్తిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు తీసుకొని ఉత్పత్తి తీయాలని సూచించారు. సరైన మ్యాన్ పవర్ లేనప్పుడు డ్రాయింగ్, బ్లాస్టింగ్ వంటివి ఒకే షిఫ్ట్ లో చేయించడం వల్ల ఉన్నవారిపై పని ఒత్తిడి ఎక్కువై, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన సరైన పనిముట్లు, బూట్లు వంటివి ఇవ్వాలని, ఎప్పటికప్పుడు దాట్లు, దిమ్మెలతో సపోర్టు ఎక్కువగా చేసుకుంటూ ఉత్పత్తి తీయాలని కానీ ఉత్పత్తి ప్రధానంగా బొగ్గు తీయరాదని తెలిపారు. బండ పడే సమయంలో వచ్చే సిగ్నల్స్ ను గమనించుకుంటూ పనిచేసే విధంగా కార్మికులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటికే ఎక్కువ రేటు పెట్టి కొంటున్న డిటోనేటర్ల వల్ల వరుసగా ప్రమాదాలు జరిగాయని, ఇప్పుడు ఈ గనిలో ఈ విధమైన ప్రమాదం జరిగినందున రక్షణ చర్యలపై కార్మికులకు సమావేశాలతో అప్రమత్తం చేస్తూ, రక్షణ పరికరాలు ఇవ్వడంలో అలసత్వం చూపరాదని సూచించారు. సేఫ్టీ సమావేశాలలో యాజమాన్యాన్ని ప్రశ్నించని గెలిచిన సంఘాల అసమర్థతతోనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని విమర్శించారు.



## జే రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**

తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ నాయకులు, పట్టణ అధ్యక్షుడు జే రవీందర్ (జేఆర్) ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందగా, మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో జేఆర్ కుటుంబ సభ్యులను రాష్ట్ర కార్మిక, మైనింగ్, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ముందుగా రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి, వారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మంత్రి వివేక్ మాట్లాడుతూ, జే రవీందర్ తో ఉద్యమ సమయంలో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జే రవీందర్ ఎంతో నిబద్ధతతో పనిచేశారని తెలిపారు. జే రవీందర్ రాజకీయాల్లో అజాత శత్రువు అని, హుందాగా రాజకీయాల్లో కొనసాగారని కొనియాడారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఊపు అందుకున్న సరిత తిరుపతయ్య.. 2029 లక్ష్యంగా అడుగులు

### గద్వాల రాజకీయాల్లో మళ్లీ చర్చనీయాంశంగా మారిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్

### ఓటమి తర్వాత పుంజుకుంటున్న వర్గం.. వచ్చే ఎన్నికలపై అనుచరుల ధీమా

**గద్వాల టౌన్ అక్షరకలం:**

జోగులాంబ గద్వాల జిల్లా రాజకీయాల్లో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పేరు మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. 2019 నుంచి 2024 వరకు జడ్పీ చైర్‌పర్సన్‌గా కొనసాగిన ఆమె.. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి గద్వాల అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలైనప్పటికీ, తన రాజకీయ ప్రస్థానాన్ని మాత్రం కొనసాగిస్తున్నారు. తాజాగా రాష్ట్ర రాజకీయ పరిణామాల్లో ఆమెకు లభించిన అవకాశం నేపథ్యంలో మళ్లీ తన వర్గాన్ని బలోపేతం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. 2019లో జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన సరిత తిరుపతయ్య అప్పట్లో బీఆర్ఎస్‌లో తనకున్న రాజకీయ పరిచయాలు, పలుకుబడితో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకున్నారు. అదే సమయంలో గద్వాల ఎమ్మెల్యేగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి ప్రాతినిధ్యం వహించారు. జిల్లా రాజకీయాల్లో ఇద్దరి వర్గాల మధ్య ఆధిపత్యంపై అప్పట్లోనే చర్చ సాగింది.

**కాంగ్రెస్‌లో చేరికతో మారిన రాజకీయ సమీకరణాలు**

2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సరిత తిరుపతయ్య బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం గద్వాల రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ఆమె వెంట పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఇతర స్థానిక నాయకులు కాంగ్రెస్ వైపు రావడం అప్పట్లో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి గద్వాల అసెంబ్లీ టికెట్ దక్కించుకున్న ఆమె ఎన్నికల బరిలోకి దిగారు. అయితే ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతిలో సరిత తిరుపతయ్య 7,036 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈ ఎన్నికల్లో తనకు అనుకూలంగా ఉన్న వర్గం నుంచి ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జరిగింది.

**తెరపైకి వచ్చిన బీసీ నినాదం**

ఆ ఎన్నికల సమయంలో గద్వాల నియోజకవర్గంలో బీసీ నినాదం కూడా బలంగా వినిపించింది. కురువ సామాజిక వర్గానికి చెందిన బీసీ మహిళా నాయకురాలిగా సరిత తిరుపతయ్యను గెలిపించాలని పలువురు బీసీ వర్గాల నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. అయితే ఎన్నికల ఫలితాలు మాత్రం అందుకు భిన్నంగా వచ్చాయి. మరోవైపు ఆ ఎన్నికల్లో ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన గొంగల రంజిత్‌కు 13,454 ఓట్లు రావడం కూడా ఫలితాలపై ప్రభావం చూపిన అంశాల్లో ఒకటిగా రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. బీసీ ఓట్ల సమీకరణం జరిగినప్పటికీ అవి ఏకతాటిపైకి రాకపోవడం సరిత ఓటమికి కారణాల్లో ఒకటిగా అప్పట్లో చర్చ జరిగింది.



**ఒక్కొక్కరుగా దూరమైన అనుచరులు**

ఎన్నికల అనంతరం రాజకీయ పరిస్థితులు మారిపోయాయి. సరిత తిరుపతయ్య వెంట కాంగ్రెస్‌లో చేరిన పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు తిరిగి తమ పాత రాజకీయ శిబిరాల వైపు వెళ్లారు. కొందరు కృష్ణమోహన్‌రెడ్డి వర్గంలోకి చేరగా, మరికొందరు ఇతర పార్టీల వైపు అడుగులు వేశారు. దీంతో ఒక దశలో సరిత రాజకీయంగా కొంత వెనుకబడిన పరిస్థితి కనిపించింది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల రాజకీయ పరిణామాల్లోనూ తన వర్గానికి చెందిన పలువురు ఆశావహులకు పార్టీ టికెట్లు ఇప్పించలేని స్థితికి చేరుకున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపించింది. దీంతో ఒకప్పుడు గద్వాల రాజకీయాల్లో ప్రభావవంతమైన వర్గంగా కనిపించిన సరిత వర్గం క్రమంగా బలహీనపడిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**మళ్లీ అవకాశం.. కొత్త ఊపు**

అయితే 2026లో కాంగ్రెస్ ప్రభుత్వం సరిత తిరుపతయ్యకు గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ పదవి అప్పగించడంతో ఆమెకు మరోసారి కీలక అవకాశం లభించింది. ఈ పదవి ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు, పార్టీ శ్రేణులను సమన్వయం చేసేందుకు, తన రాజకీయ ప్రాబల్యాన్ని తిరిగి పెంచుకునేందుకు అవకాశం ఏర్పడిందని అనుచరులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాలకు భిన్నంగా గద్వాల రాజకీయాలకు ప్రత్యేకమైన నేపథ్యం ఉందనే అభిప్రాయం స్థానిక రాజకీయ వర్గాల్లో ఉంది. ఎన్నో ఏళ్లుగా ఒకే రాజకీయ కుటుంబం లేదా వర్గం చుట్టూ అధికార రాజకీయాలు తిరుగుతున్నాయనే చర్చ కూడా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వస్తోంది.

**2029పై కన్ను**

2023 ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే పునాది వేసుకోవాలనే ఆలోచనలో సరిత తిరుపతయ్య వర్గం ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా బీసీ ఓట్లను ఏకతాటిపైకి తీసుకురావడం, గతంలో తన వెంట ఉన్న స్థానిక నాయకులు, కార్యకర్తలను తిరిగి సమన్వయం చేసుకోవడం ఆమె ముందున్న ప్రధాన సవాళ్లుగా కనిపిస్తున్నాయి. "2029 ఎన్నికల్లో సరిత తిరుపతయ్యను తప్పకుండా గెలిపించుకుంటాం" అని ఆమె అనుచరులు, వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే ఈసారి ఆమెకు రాజకీయ సమీకరణాలను ఎంతవరకు తనకు అనుకూలంగా మలుచుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

**గద్వాల రాజకీయాల్లో బీసీ నినాదం**

గద్వాల రాజకీయాల్లో బీసీ నినాదం ఎంతవరకు ప్రభావం చూపుతుంది? సరిత తిరుపతయ్య తన పాత వర్గాన్ని తిరిగి ఏకతాటిపైకి తీసుకురాగలరా? 2029లో ఆమె రాజకీయ పునరాగమనం సాధ్యమవుతుందా? అన్న ప్రశ్నలకు రానున్న కాలంలో జరిగే రాజకీయ పరిణామాలే సమాధానం చెప్పనున్నాయి.




# సింగరేణి అధికారుల వేధింపులకు దళిత బిడ్డ బలి

**అక్షిత రాణి మృతి సింగరేణి అధికారుల హత్యే**



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15:**

సింగరేణి అధికారుల నిర్లక్ష్యం, లైంగిక వేధింపులకు దళిత బిడ్డ తాండ్ర అక్షిత రాణి బలైందని, ఇది ఆత్మహత్య కాదు సింగరేణి అధికారులు చేసిన హత్యేనని సిపిఐ (ఏఎం) జిల్లా కన్వీనర్ సంకె రవి, జిల్లా కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ లు మంగళవారం ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతంలో నివసిస్తూ ఎంతో కష్టపడి ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ విద్యలో బిటెక్ చేసి, తన భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కంటూ సింగరేణి రామగుండం ఆర్జి-1 ఏరియాలోని 2 ఇంక్లైన్ గనిలో ఇండస్ట్రియల్ ట్రైనింగ్ చేస్తున్న దళిత బిడ్డ తాండ్ర అక్షిత రాణి జీవితాన్ని గని ఓవర్ మెన్ రవి కుమార్, నవీన్ కుమార్ లు చిదిమేశారని ఆరోపించారు. వీరికి అండగా ఉన్న సింగరేణి అధికారులైన ఏరియా జిఎం, గని మేనేజర్ ల మూలంగానే అక్షిత రాణి ఆత్మహత్య చేసుకుందన్నారు. దళిత బిడ్డపై అగ్రకుల అహంకారంతో దుర్మార్గానికి పాల్పడటమే కాకుండా ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని, మనోవేదనకు గురైన అక్షిత రాణి ఆత్మహత్య చేసుకోవడం సింగరేణి అధికారులు చేసిన హత్యేనని ఆరోపించారు. దీనికి బాధ్యులైన రవి కుమార్, నవీన్ కుమార్ లతో పాటు వీరికి సహకరించిన ఏరియా జిఎం, గని మేనేజర్లపై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ, అత్యాచార, హత్య కేసులు నమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సింగరేణి సంస్థను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే ఛలో గోదావరిఖని కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు.

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సిద్ధి వినాయకుడి సన్నిధిలో మహా అన్నదానం



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15:**

జిల్లాలోని నస్పూర్ లో గల టీఎన్జీవో గృహ నిర్మాణ సొసైటీ లో శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయిత ప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో గృహ నిర్మాణ సొసైటీ అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, అన్నదానం నిర్వహించిన దాతలకు శ్రీ సిద్ధి వినాయకుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా మండలి వద్ద ప్రతిరోజూ మధ్యాహ్నం మహా అన్నదానం, సాయంత్రం అల్పాహారం దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అన్నదాన దాతలను సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, పుప్పాల హనుమంతరావు, పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావు, బొడ్డు శ్రావణ్ కుమార్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, నాగేశ్వరరావు, గుండేటి యోగేశ్వర్, తిరుపతిరెడ్డి, సునీత, రాజేందర్, టి తిరుపతి, ఎన్ సత్యనారాయణ, పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజే ల వినియోగంపై నిషేధం

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**



గణపతి నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులను శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించాలనే లక్ష్యంతో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో డీజే ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని పట్టణ ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో స్థానిక డిజే, సౌండ్ సిస్టం ఆపరేటర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాల వేళ శబ్ద కాలుష్యం కాకుండా చూడటం, ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటం పోలీస్ శాఖ ముఖ్య ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గణపతి ఉత్సవాల్లో, నిమజ్జన ఊరేగింపులలో డిజే శబ్ద వ్యవస్థల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. గణపతి ఉత్సవమూర్తుల స్థాపన నుండి నిమజ్జనం వరకు ఎక్కడా డిజే లను ఉపయోగించకూడదని స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి డిజే లను ఉపయోగిస్తే, సదరు సౌండ్ సిస్టమ్ పరికరాలను సీజ్ చేయడమే కాకుండా, మండపాల నిర్వాహకులు, డిజే, సౌండ్ సిస్టం ఆపరేటర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భక్తులు, గణేష్ మండలి సభ్యులు పోలీసు శాఖకు సహకరించి, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

# చెన్నూరును ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## 2027 గోదావరి పుష్కరాలకు చెన్నూరు లో 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15:**

చెన్నూరు ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని, 2027 జూలైలో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు లో పుష్కర ఘాట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నీటిపారుదల శాఖ అధికారి విష్ణు, మండల తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు 2027 కొరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ఇందులో భాగంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చెన్నూరు లో పుష్కరాలు, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు 70 కోట్ల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. సుమారు 8 కోట్ల రూపాయలతో పుష్కర ఘాట్లు, స్నానపు గదులు, రహదారులు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, పుష్కరాలకు దాదాపు 1 లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, పార్కింగ్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి రోడ్డుతో పాటు చెన్నూరు పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, అంబేద్కర్ విగ్రహం నుంచి చెన్నూరు వరకు సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ, లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, పేదలు, చిరు వ్యాపారులకు ప్రయోజనం కలిగేలా 1 కోటి 20 లక్షల రూపాయల డిఎంఎఫ్టి నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద సుమారు 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగునీరు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరు పెద్ద చెరువును సుమారు 17 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, శివ్వారం గోదావరి మొసళ్ల మడుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్ర






వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పనులు చేపడుతున్నామని, కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం, కోటిలింగాల, చెన్నూరు లోని అంబ అగస్తేశ్వర ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పుష్కరాల నాటికి ఆలయాలు, పుష్కర ఘాట్లు, రోడ్లు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెన్నూరు లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని సెప్టెంబర్ నెలలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అనంతరం పుష్కర ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో భూమిపూజ నిర్వహించారు. చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బొక్కలగూడెంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పేద గౌడ కులస్తులలో ఇందిరమ్మ ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సన్న బియ్యం పంపిణీ తదితర అంశాలపై మంత్రి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం చెన్నూరు మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు అందుబాటులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చెన్నూరు లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. 100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూనిఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్‌కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వారాహి, అష్టలక్ష్మి మహంకాళి కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**



పట్టణంలోని కామాఖ్య లలిత శ్యామల వారాహి శక్తిపీఠం, కామాఖ్య పీఠం ఆలయంలో త్రిశక్తి అష్టలక్ష్మి మహంకాళి కామాఖ్య అమ్మవారి దేవాలయంలో జిల్లాలోని బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్లను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ, బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సకల శుభాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, రైతులకు వ్యవసాయంలో శ్రేయస్సు కలగాలని, కార్మికులు, వృత్తిదారులు, వ్యాపారులు సహా సమస్త ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెంది సుఖసంతోషాలతో జీవించాలని వేడుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి అన్ని విధాల సౌభాగ్యాలు, సకల సౌకర్యాలు, ఆరోగ్యభాగ్యం ప్రసాదించి, అభివృద్ధి పథంలో మరింత ముందుకు నడిపించాలని వారాహి అమ్మవారిని ప్రార్థించరన్నారు. ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు వేద పండితులు, ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి, శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలోని భారీ గణనాథుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, టిపిసిసి సభ్యుడు చిలుముల శంకర్, అధికార ప్రతినిధి దేవసాని ఆనంద్, పట్టణ జనరల్ ప్రధాన కార్యదర్శులు కన్నూరి వెంకటేష్, దెబ్బేటి రమేష్, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్యామ్, అబ్దుల్ ఖలీల్, సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షులు బండి రాము, మాజీ కౌన్సిలర్ శంకర్ సింగ్, కాసర్ల యాదగిరి, సీనియర్ నాయకులు కుంబాల రాజేష్, గద్దల కుమార్, అలీ భాయ్, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాలకులు విస్మరించడం అన్యాయమని, ఆ మహత్తర పోరాట చరిత్రను భావితరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా వేలాది మంది రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు సాగించిన పోరాటం తెలంగాణ చరిత్రలో మహత్తర అధ్యాయమని తెలిపారు. రైతులకు భూమి, వెట్టిచాకిరీ నిర్మూలన, సామాజిక న్యాయం కోసం కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన ఈ పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, అలాంటి చారిత్రక పోరాటాన్ని నేటి తరానికి తెలియకుండా చేయడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. మందీ చరిత్రను మా చరిత్ర అంటూ బీజేపీ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బీజేపీ పాత్ర ఏమిటో, ఆ పోరాటంలో పోరాడిన తమ వీరులు ఎవరో తెలంగాణ ప్రజలకు బీజేపీ నాయకులు స్పష్టంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు రేగుంట చంద్రశేఖర్, దాగం మల్లేష్, భీమనాదని సుదర్శన్, మండల కార్యదర్శి వనం సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, నాయకులు తాళ్లపల్లి వీరయ్య, రొడ్డ నరేష్, ఏగ్గేటి రాజేశ్వరరావు, ఆంథోని దినేష్, సాధనవేణి ప్రభాకర్, మహిళా నాయకురాలు రేఖ, మంజుల, ప్రజానాట్యమండలి కళాకారులు రెంటాల శ్యామ్, జూలవేణి మోహన్ లు పాల్గొన్నారు.

# పెరిగిన పాల ధరలు

**అక్టోబర్ 1 నుండి లీటర్ పాలు వంద**

**మందమర్రి, సెప్టెంబర్ 15 అక్షర కలం:**

పట్టణంలో అక్టోబర్ 1 నుండి లీటర్ పాలు ధర 100 రూపాయలకు పెంచడం జరిగిందని మండల పాల విక్రయదారుల సంఘం నాయకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలో మంగళవారం మండల పాడి రైతుల సమావేశం నిర్వహించగా, మండలంలోని పాల రైతులు అందరూ కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, పెరిగిన ధరల తోపాటు దాణా ఖర్చులు విపరీతంగా పెరగడం జరిగిందని, గతంలో కంటే దాణా ధరలు రెండు రెట్లు ఎక్కువగా పెరిగాయని, దీంతో పాడి రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రజలకు అక్టోబర్ 1 నుండి పాలు లీటరుకు 100 రూపాయలకు అమ్మాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలంతా పాల రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల విక్రయదారుల సంఘ సభ్యులు సంఘ కుమార్, దేవరనేని సంజీవరావు, గిర్నాటి జనార్ధన్, సృజన్, మల్లేష్, నరేందర్, శ్రావణ్, స్వామి, సుధాకర్, మారుతి, రాములు, రమేష్, పబ్బు, వివిధ గ్రామాల పాడి రైతులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955